

# త్వరలోనే ఆకట్టుకునేలా చింతలగుంట చిల్డ్రన్స్ పార్కు

**- మంత్రి రోజా**

పుత్తూరురూరల్, జనవరి 27 ప్రభాతవార్త: పుత్తూరులోని చింతలగుంటలో త్వరలోనే ఆకట్టుకునేలా చింతలగుంట చిల్డ్రన్స్ పార్కు నిర్మాణం జరుగుతోందని మంత్రి రోజా అన్నారు. శనివారం పుత్తూరులో నిర్మాణంలో ఉన్న పార్కు ప్రహరీ నిర్మాణానికి మున్సిపాలిటీ జనరల్ నిధులు రూ.24 లక్షలతో భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుత్తూరులో ఇప్పటికే ఒక పెద్ద పార్కును ప్రారంభించగా అలాగే వడమాలపేటలో పద్మావతి ఉద్యానవనం కూడా ప్రారంభించామని, నగరిలో ఫిబ్రవరి 10న ఒక పెద్ద పార్కుని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. పుత్తూరు పట్టణంలో చిన్న పిల్లల కోసం చింతలగుంటలో చిల్డ్రన్స్ పార్కుని కూడా త్వరలో కంప్లీట్ చేస్తామని తెలిపారు. మంత్రికి స్థానిక నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, వైస్ చైర్మన్ జయప్రకాష్, శ్రీ కామాక్షి సమేత శ్రీ సదాశివేశ్వర స్వామి ఆలయ చైర్మన్ కొడగంటి రమేష్ బాబు, శ్రీ ద్రౌపదీదేవి ఆలయ చైర్మన్ మోహన్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





# వైఎస్ఆర్ ఆసరాతో మహిళలకు రుణ విముక్తి

**- డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



ఎస్ఆర్‌పురం, జనవరి 27 ప్రభాతవార్త: వైఎస్ఆర్ ఆసరా పథకంతో మహిళలు పూర్తిగా రుణ విముక్తి చెందారని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. ఎస్ఆర్ పురంలో శనివారం డిప్యూటీ సిఎం నారాయణస్వామి 4వ విడత వైఎస్ఆర్ ఆసరా పథకం కింద లబ్దిదారులకు రూ.7.48 కోట్ల రూపాయల మెగా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సిఎం మాట్లాడుతూ మండల పరిధిలో 814 స్వయం సహాయక సంఘాలకు వైఎస్ఆర్ ఆసరా కింద రూ.7.48 కోట్లు వారి వ్యక్తిగత బ్యాంకు ఖాతాలకు జమ అయ్యాయన్నారు. సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మహిళలకు ఇచ్చిన హామీని పూర్తిగా అమలు చేశారన్నారు. ఇప్పటికీ అర్హులుగా వుండి ఎవరికైనా వైఎస్ఆర్ ఆసరా నిధులు జమ కాకుంటే చేతులు ఎత్తాలని ఆయన కోరారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించిన ఘనత ఒక్క సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యంగా చేసిన సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని మరొకసారి ఎన్నికల్లో ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఎ పిడి డిఎంకె తులసీ, ఎంపిడిఓ కృష్ణయ్య, తహసిల్దారు బెన్నురాజ్, ఎపిఎం రోజా, డిసిసిబి డైరెక్టర్ బాలసుబ్రమణ్యంరెడ్డి, సర్పంచ్ హరిత, నాయకులు కుప్పయ్య, విజయబాబు, సూరిరెడ్డి, జనార్ధన్, గురువారెడ్డి, మణి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిత్తూరు ఎవరికి చిక్కేనో !?

- వైకాపా అభ్యర్థిత్వం క్లారిటీతో ప్రచారంలో ఎంసి విజయానందరెడ్డి
- తెలుగుదేశం-జనసేన కూటమిలో సందిగ్ధం
- ఆశావాహులతో కలిసి తెలుగుదేశం పిలుస్తోంది రా....! కదలిరా...!
- అంతుబట్టని మాజీ ఎమ్మెల్యే సికె బాబు వైఖరి!





చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: ఎప్పుడు ఎన్నికలు జరిగినా చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఇరు పార్టీల నుండి రెండు బలమైన సామాజిక వర్గాల మధ్య పోటీ వుంటుంది. ఇక్కడి నుండి ఒక పార్టీ తరపున రెడ్డి సామాజిక వర్గం అభ్యర్థి పోటీ పడితే మరో పార్టీ నుండి బలిజ సామాజిక వర్గం అభ్యర్థి పోటీ పడుతారు. గత ఐదారు అసెంబ్లీ ఎన్నికలను పరిశీలిస్తే ఈ రెండు సామాజిక వర్గాల మధ్య గెలుపు ఓటములు దోబుచులాడుతున్నాయి. 2024 అసెంబ్లీ ఎన్నికల్లో సైతం చిత్తూరు నుండి ఈ రెండు సామాజిక వర్గాలు మరోసారి పోటీ పడుతాయని పరిశీలకులు భావిస్తున్నారు. అయితే ఈ సారి చిత్తూరు అసెంబ్లీ ఎన్నికల్లో సంప్రదాయంను మార్చాలని మరో బలమైన వర్గం తమకు అభ్యర్థిత్వం కేటాయించాలని తెలుగుదేశం పార్టీ అధిష్టానంపై ఒత్తిడి పెంచుతోంది. ఎన్నికల వాతావరణం ప్రారంభం కావడంతో అధికార వైకాపా ఎన్నికలను ఆటను ప్రారంభించింది. చిత్తూరు సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు అభ్యర్థిత్వం కేటాయించకుండా అర్టీసీ వైస్ ఛైర్మన్ ఎంసి విజయానందరెడ్డిని చిత్తూరు నియోజకవర్గ వైకాపా ఇన్‌ఛార్జీగా నియమిస్తూ చిత్తూరు అభ్యర్థింపై వైకాపా అధిష్టానం క్లారిటీ ఇచ్చింది. మరోవైపు బలిజ సామాజిక వర్గంకు దూరం కాకుండా సిట్టింగ్ ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడానికి వైకాపా అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వైకాపా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన ఎంసి విజయానందరెడ్డి అప్పుడే నియోజకవర్గంలో ప్రచారం ముమ్మరం చేశారు. మరోవైపు తెలుగుదేశం-జనసేన పొత్తు వున్నప్పటికీ సీట్లపై ఇప్పటి వరకు క్లారిటీ కన్పించకపోవడంతో ఇరు పార్టీ నేతల్లో ఆయోమయం నెలకొంది. పొత్తులో భాగంగా రాష్ట్ర స్థాయిలో జనసేనకు తెలుగుదేశం ఎక్కువ సీట్లు కేటాయిస్తే అందులో చిత్తూరు తప్పనిసరిగా వుంటుందని జనసేన నేతలు ఆశలు పెట్టుకొన్నారు. మరోవైపు జనసేన పొత్తును పెడచెవిన పెట్టి తెలుగుదేశం పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు చిత్తూరు నియోజకవర్గంలో ఎన్నికల్లో పోటీ చేయడానికి సిద్ధమైన ఆశావాహులతో తెలుగుదేశం పిలుస్తోంది రా...! కదలిరా...! కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. చిత్తూరు నుండి తెలుగుదేశం తరపున పోటీ చేయడానికి ఇప్పటికే ఏడు మంది ఆశావాహులు సిద్ధమయ్యారు. బలిజ సామాజిక వర్గం నుండి దివంగత టిటిడి ఛైర్మన్ డికె ఆదికేశవులు తనయుడు డిఎ శ్రీనివాస్, మాజీ మేయర్ కఠారి హేమలత, జిల్లా తెలుగుదేశం ఉపాధ్యక్షుడు కాజూరు బాలాజీలు అభ్యర్థిత్వం కోసం పోటీ పడుతుండగా కమ్మ సామాజిక వర్గం నుండి గురజాల జగన్మోహన్‌నాయుడు, తెలుగుదేశం సీనియర్ నాయకులు చంద్రప్రకాష్, తెలుగు యువత వసంత్‌కుమార్‌లు పోటీ పడుతుండగా బీసీ సామాజిక వర్గం నుండి సిఆర్ రాజన్‌లు పోటీ చేయడానికి సిద్ధమయ్యారు. వీరిలో డిఎ శ్రీనివాస్ అభ్యర్థిత్వంపై పార్టీ అధిష్టానం ఎక్కువగా మొగ్గు చూపే అవకాశం కన్పిస్తోంది. ఒకవేళ చిత్తూరు నుండి డిఎ శ్రీనివాస్ తెలుగుదేశం పార్టీ తరపున పోటీ చేయడానికి నిరాకరిస్తే మిగిలిన వారి పేర్లను పార్టీ అధిష్టానం పరిశీలించి ఒక పేరును ఖరారు చేసే అవకాశం వుంది. మరోవైపు చిత్తూరులో బలమైన వర్గం వున్న మాజీ ఎమ్మెల్యే సికె బాబు నిర్ణయం ఏమిటనేది ఇప్పటి వరకు ఎవరికి అర్థం కాని పరిస్థితి నెలకొంది. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన రాజకీయ పరిణామాలతో కాంగ్రెస్ పార్టీకి దూరమైన మాజీ ఎమ్మెల్యే సికె బాబు ఆపై బిజెపిలో చేరారు. 2019 ఎన్నికలకు ముందు మాజీ ఎమ్మెల్యే సికె బాబు తెలుగుదేశం పార్టీలో చేరి చిత్తూరు, పూతలపట్టు, గంగాధరనెల్లూరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల విజయం కోసం ప్రచారం చేశారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి రావడంతో మళ్ళీ మాజీ ఎమ్మెల్యే సికె బాబు స్తబ్ధు అయ్యారు. చిత్తూరు నియోజకవర్గ పరిధిలో మాజీ ఎమ్మెల్యే సికె బాబుకు ఇప్పటికీ గట్టి పట్టు వుంది. ఈ ఎన్నికల్లో ఆయనకు ప్రధాన పార్టీలు అభ్యర్థిత్వం ఇవ్వకపోయినా ఆయన పోటీకి సిద్ధమైతే అధికార వైకాపాకు కష్ట పరిస్థితులు ఏర్పడుతాయని పరిశీలకులు భావిస్తున్నారు. ఈ క్రమంలో పిసిసి అధ్యక్షురాలు షర్మిలా ఈ నెల 29న చిత్తూరు రానుండటంతో మాజీ ఎమ్మెల్యే సికె బాబుతో సమావేశం అవుతారని ప్రచారం జరుగుతుంది. ఒకవేళ మాజీ ఎమ్మెల్యే సికె బాబు పిసిసి అధ్యక్షురాలు షర్మిలాతో సమావేశమై మళ్ళీ కాంగ్రెస్‌లో చేరడానికి సిద్ధమైతే చిత్తూరులో ఎన్నికల పోటీ ఆసక్తికరంగా మారనుంది.

# త్వరితగతిన పెండింగ్ కేసులు పరిష్కారం

**రాష్ట్ర హైకోర్టు జడ్జి రావు రఘునందనరావు**



జ్యుడిషియల్ ఆఫీసర్స్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టీస్ రావు రఘునందనరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్, ఇతర న్యాయమూర్తులు

చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: జిల్లాలో వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో వున్న వివిధ రకాల కేసులను త్వరితంగా పరిష్కరించాలని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు పేర్కొన్నారు. జడ్పీ సమావేశభవనంలో శనివారం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి రావు రఘునందన రావు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్‌తో కలిసి అడ్మినిస్ట్రేషన్ సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారానికి సంబంధించి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని జ్యుడిషియల్ ఆఫీసర్స్‌కు నిర్వహించిన కాన్ఫరెన్స్‌లో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో హైకోర్టు జడ్జి రావు రఘునందనరావు ఈ సందర్భంగా ఎక్కువ కేసులు పరిష్కరించిన న్యాయమూర్తులను అభినందించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సివిల్, క్రిమినల్ కేసుల పరిష్కారం కోసం అవసరమైతే విశ్రాంతి న్యాయమూర్తుల సలహాలు, సూచనలు తీసుకొని కేసులను త్వరితంగా పరిష్కరించాలన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావ్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, 13 మండల న్యాయ సేవాధికార సంస్థల ఆధ్వర్యంలో లోక్ ఆదాలత్, జాతీయ లోక్ ఆదాలత్‌లు నిర్వహించి వివిధ రకాల కేసులను పరిష్కరించడం జరిగిందన్నారు. జిల్లాలో కోర్టు భవనాలు, జడ్జిల క్వాటర్స్ నిర్మాణ పనులకు సంబంధించి వివరాలను హైకోర్టు జడ్జికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వివరించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఐ.కరుణకుమార్, 8వ అదనపు జిల్లా జడ్జి ఎస్.శ్రీదేవి, అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి డి.ఉమాదేవి, 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి మాధవి, 3వ అదనపు 1వ తరగతి మేజిస్ట్రేట్ ఎస్.శ్రీనివాసమూర్తి, 4వ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ షేక్ బాబజాన్, స్పెషల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కీర్తన, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని అదనపు సీనియర్, జూనియర్ జడ్జీలు, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కుప్పంలో చంద్రబాబుకు జనం బైబై చెప్పడం ఖాయం

**ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్**



కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త: వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడుకు కుప్పంలో ప్రజలు టాటా, బైబై చెప్పడం ఖాయమని ఎమ్మెల్సీ,జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ పేర్కొన్నారు. శనివారం కుప్పంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ అధ్వర్యంలో మహిళా సంఘాలకు వైఎస్సార్ ఆసరా పథకం కింద 7.90కోట్ల చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు నాయుడు అటు కర్ణాటక, ఇటు తెలంగాణాలో ప్రకటించిన పథకాలు ప్రకటించారే తప్ప సొంత స్కీములు ప్రకటించరా అని ప్రశ్నించారు. రెండు కాంగ్రెస్, ఒకటి వైకాపా పథకాలను ప్రకటించారని పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో నాలుగు విడతల్లో మహిళలకు 32కోట్ల మేర ఖాతాల్లో సిఎం జగన్ జమ చేశారన్నారు. మహిళలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న వ్యక్తి సిఎం జగన్ అన్నారు. గతంలో మహిళలకు రుణమాఫీ, పసుపు కుంకుమ అని చెప్పిన చంద్రబాబు మహిళలకు ఒక్కరూపాయి నిధులు వేశారా అని ప్రశ్నించారు. మహిళలకు ఎటిఎం కార్డులు సైతం ఇచ్చి మోసగించారన్నారు. కుప్పంలో అవి చేశాం ఇది చేశాం అంటూ దేశం నేతలు పనికిరాని మాటలు మాట్లాడతారని వ్యాఖ్యానించారు. కుప్పం ప్రజలు తనను మీ బిడ్డగా భావించి తనకు ఒక్క అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ భరత్ కోరారు. మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ మాట్లాడుతూ కుప్పంలో వైకాపా గెలవడం ఖాయమన్నారు. మహిళలే సిఎం జగన్ తమకు చేసిన లబ్ధి గురించి ఆలోచించి వైకాపాకు ఓట్లేయడం ఖాయమన్నారు. కుప్పంలో మెప్మా తరపున మహిళా మార్టు ఏర్పాటు చేయాలని మెప్మా పిడి రాధికను కోరారు. అనంతరం సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. సమావేశంలో చిత్తూరు ఎంపి రెడ్డెప్ప, పరిశీలకుడు రెడ్డెప్ప,ఎపిసిఎస్‌సి డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, కౌన్సిలర్లు రంగయ్య, గణపతి, సయ్యద్‌అలీ, రాజ్‌కుమార్, సోమశేఖర్, మోహన్‌రాం, మణి, రవి,ఎంఆర్ సురేష్, నాగరాజు, నేతలు పత్రాల మునిరత్నం, సిపి మనోహర్, సర్దార్ బాషా, రాజా, కో ఆప్షన్ అరుల్, అవినాష్, మెప్మా ఎపిఎం శోభ, మెప్మాసిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 16న పద్మావతి అమ్మవారి ఆలయంలో రథసప్తమి

**13న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం**

తిరుచానూరు, జనవరి 27, ప్రభాతవార్త: ఫిబ్రవరి 16వ తేదిన రథసప్తమి పర్వదినం సందర్భంగా తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు ఏడు వాహనాలపై ఊరేగి భక్తులను అనుగ్రహించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం 7.15 నుండి 8.15 గంటల వరకు సూర్యప్రభ వాహనం, ఉదయం 8.45 నుండి 9.45 గంటల వరకు హంస వాహనం, ఉదయం 10.15 నుండి 11.15 గంటల వరకు అశ్వ వాహనం, ఉదయం 11.45 నుండి మధ్యాహ్నం 12.45 గంటల వరకు గరుడ వాహనంపై విహరించి భక్తులను కటాక్షించనున్నారు. మధ్యాహ్నం 1.15 నుండి 2.15 గంటల వరకు చిన్నశేష వాహనం, సాయంత్రం 6 నుంచి రాత్రి 7 గంటల వరకు చంద్రప్రభ వాహనం, రాత్రి 8.30 నుండి 9.30 గంటల వరకు గజవాహనంపై దర్శనమిస్తారు. రథసప్తమి సందర్భంగా సాయంత్రం 3.30 నుండి 4.30 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలోని శ్రీ కృష్ణస్వామి వారి ముఖ మండపంలో అమ్మవారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వైభవంగా నిర్వహిస్తారు. తిరుచానూరులోని శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన గల శ్రీ సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో ఉదయం 6 నుండి 7 గంటల వరకు స్వామి వారు అశ్వవాహనాన్ని అధిష్టించి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

**రథసప్తమి సందర్భంగా పలు సేవలు రద్దు :**

రథసప్తమి సందర్భంగా అమ్మవారి ఆలయంలో నిర్వహించే లక్ష్మీపూజ, ఆర్జిత కల్యాణోత్సవం, కంకుమార్చన, బ్రేక్ దర్శనం, ఊంజల సేవ, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దు చేసింది.

# దొంగతనానికి వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై మృతి



చనిపోయిన రమేష్

దొరవారిసత్రం,జనవరి 27 ప్రభాతవార్త: దొరవారిసత్రం మండలంలోని నెలబల్లి గ్రామ సమీపంలోని తెలుగంగా కాలువ సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫారమ్‌ను దొంగతనం చేయడానికి వచ్చి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికి అక్కడే మృతి చెందని విషయం శనివారం చోటు చేసుకుంది. విద్యుత్‌శాఖ అధికారులు, పోలీసులు వివరాలు మెరకు డక్కిలి మండలం మాధవయ్య పాళ్లెం గ్రామానికి చెందిన చీమలదిన్నే రమేష్(31) శుక్రవారం రాత్రి నెలబల్లి గ్రామ సమీపంలోని జాతీయ రహదారి వెంబండిలోని ముళ్లపోదలలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫామ్‌ను దొంగతనం చేస్తుండగా విద్యుత్ షాక్ గురై మృతి చెందాడు. విషయం తెలుసుకున్న విద్యుత్ శాఖ అధికారులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలాన్ని ఎస్‌ఐ తిరుమలరావు పరిశీలించారు. మృతి చెందిన రమేష్ మృతదేహన్ని పంచనామ నిమిత్తం నాయుడుపేట ప్రభుత్వ ఆసుప్రతికి తరలించారు. అనంతరం ఎఈ జగదీష్ పిర్యాదు మెరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# జగనన్న లేఔట్‌లో అక్రమాలకు పాల్పడ్డ ఎమ్మెల్యే ఆనం

**నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి ఆరోపణ**



వెంకటగిరి, జనవరి 27, ప్రభాతవార్త: జగనన్న లేఔట్‌లో ఎమ్మెల్యే ఆనం రామనారాయణ రెడ్డి అక్రమాలకు పాల్పడినట్లు వైసిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి భవనంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. జగనన్న లే అవుట్‌లో ఒక సెంటు భూమి మాత్రమే పేదలకు ఇచ్చే విధంగా ప్రభుత్వం జీవో ఇచ్చిందని తెలిపారు. అయితే రెండు సెంట్లు భూమిని ఇస్తామని ఆనం అందరినీ మోసం చేశారని తెలిపారు. ఆనం చేసిన అక్రమాలు లోకాయుక్త నుండి తప్పించుకోవచ్చేమో కానీ అవినీతి ముద్ర ఆయనపై ఉందని తెలిపారు. వెంకటగిరి నుండి పట్టించుకోని ఆయన మరల వెంకటగిరి దారేది అని వస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 29వ తేదీ డిప్యూటీ సిఎం నారాయణస్వామి, పురపాలక శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్‌ల చేత టిక్కో గృహాలను ప్రారంభిస్తామని తెలిపారు. వైసిపి నేత కళ్యాణ రామ మైనింగ్ అధినేత వి సర్వజ్ఞ కుమార యాచేంద్ర మాట్లాడుతూ మైనింగ్‌లో అక్రమాలు జరుగుతున్నట్లు తెలుగుదేశం వారు చేస్తున్న ఆరోపణలు అవాస్తమన్నారు. రామ్ కమార్ రెడ్డి మైనింగ్ అక్రమానికి సహకారమిస్తున్నట్లు వారు చేస్తున్న ఆరోపణ అవాస్తమన్నారు. నేదురుమల్లి కుటుంబ నిప్పులాంటిదని తెలిపారు. సమావేశంలో చైర్ పర్సన్ నక్క భానుప్రియ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ దొంతు శారత, వైస్ చైర్మన్ బాలయ్య, ఉమామహేశ్వరి, వైసిపి జిల్లా కార్యదర్శి హరికృష్ణ, పట్టణ కన్వీనర్ ఢిల్లీ బాబు, కౌన్సిలర్లు కళ్యాణి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, మాడ జానకిరామయ్య, వయిదా, నాయకులు కోటేశ్వరరావు, మురళీకృష్ణ, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారత స్ఫూర్తినిచ్చేలా కూడలిలో ఏర్పాటు

**కమిషనర్ హరిత**



తిరుపతి కార్పొరేషన్, జనవరి 27, ప్రభాతవార్త: మహిళా సాధికారత స్ఫూర్తినిచ్చేలా, నేటి పరిస్థితుల్లో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తుండాలని విద్యార్థినీలకు, మహిళలకు స్ఫూర్తి నిచ్చేలా వివిధ వృత్తుల్లో రాణిస్తున్న 8 మహిళల విగ్రహాలను తిరుపతి శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీ కార్నర్ కూడలిలో ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. మహిళా యూనివర్సిటీ కార్నర్ వద్ద జరుగుతున్న ఫ్రీ లెఫ్ట్, సుందరికీరణ పనులను తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మున్సిపల్ డిఈ మహేష్‌కి సూచనలు జారీ చేస్తూ త్వరగా ఫ్రీ లెఫ్ట్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. అదే విధంగా అక్కడ సర్కిల్ వద్ద చేపట్టిన సుందరీకరణ పనులను పరిశీలిస్తూ గ్రీనరీ పెంపుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బైపాస్ రోడ్డుకి వెళ్లే ప్రధానమైన ఈ రహదారి కార్నర్‌లో ఫ్రీ లెఫ్ట్ అవశ్యకతను గుర్తించి పనులు చేపట్టడం జరిగిందని, అతి త్వరలో ఈ కూడలిని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారనే అంశాన్ని విద్యార్థినీలకు, మహిళలకు స్ఫూర్తినిచ్చేలా ఈ కూడలిపై వివిధ వృత్తుల్లో రాణిస్తున్న 8 మహిళా విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నట్లు తిరుపతి నగర పాలక సంస్థ కమిషనర్ హరిత తెలిపారు.

# శివయ్య సన్నిధిలో వారాంతపురద్దీ: ఆకస్మిక పరిశీలనలు



శ్రీకాళహస్తి,జనవరి 27 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో వారాంతపురద్దీ చోటు చేసుకుంది. శనివారం నుంచి వరుసగా రెండు రోజులు సెలవు కావటంతో రద్దీ పెరుగుతుంది. శనివారం భోళాశంకరుని సన్నిధిలో అతిధుల తాకిడి పెరిగింది. ఈ నేపధ్యంలో పూజలు చేయించుకునే భక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ కె.యస్ రామారావు ఆదేశాలతో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, సతీష్‌మాలిక్ ఉదయం నుంచి ఆలయంలోని రాహుకేతుదోష పూజలు నిర్వహించే మండపాల్లో పరిశీలనలు జరిపారు. భక్తుల నుంచి పూజలు జరిపి ఎలాంటి సంభావనలు తీసుకోరాదని బలవంతపు వసూళ్ళు ఉండకూడదని హెచ్చరించారు. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్న దళారిల వ్యవస్థ మారటం లేదు. అయినా తమ వంతు బాధ్యతగా అధికారులు పరిశీలనలు జరుపుతున్నారు. భక్తుల భద్రతపై దృష్టి సారిస్తున్నారు. ఉదయం నుంచి ఆలయంలో రద్దీ ఎక్కువగా ఉంటే రూ.500లు,రూ.750, రూ.1500 అధికారులు మండపాల్లోనే తిష్టవేసి పర్యవేక్షించారు.

**పెరుగుతున్న రాహుకేతు పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో శనివారం సాయంత్రం దేవస్థానం అందించిన సమాచారం మేరకు 30 వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి రూ.500ల టిక్కెట్లతో 2837 మంది, రూ.1500టిక్కెట్లతో 505 మంది, రూ.2500 టిక్కెట్లతో ఆలయం లోపల 396 మంది, రూ.5వేల టిక్కెట్లతో 87 మంది పూజలు జరిపించుకున్నారు. ఇక అభిషేకాలు 114 మంది జరిపించుకోగా మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకోగా శనీశ్వర అభిషేకాలు 77 జరిపించుకోగా ప్రసాదాలు సుమారు 25వేలు జరిగినట్లు సమాచారం. ప్రత్యేక దర్శన టిక్కెట్లు రికార్డు స్థాయిలో 7682 అమ్ముడు పోయాయి.

## జిల్లా స్థాయి పోటీలకు పాలసముద్రం క్రికెట్ మహిళా జట్టు

పాలసముద్రం, జనవరి 27 ప్రభాతవార్త:



నియోజకవర్గ స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీల్లో పాలసముద్రం మండల మహిళా క్రికెట్ జట్టు సత్తా చాటింది. నియోజకవర్గ స్థాయి మహిళా క్రికెట్ పోటీల్లో పాలసముద్రం మండల మహిళా క్రికెట్ జట్టు విజయం సాధించడంతో జిల్లా స్థాయి ఆడుదాం ఆంధ్రా పోటీలకు పాలసముద్రం మహిళా క్రికెట్ జట్టు దూసుకెళ్ళింది. నియోజకవర్గ స్థాయి పోటీల్లో విజయం సాధించి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన మహిళా క్రికెట్ జట్టు సభ్యులను తహసిల్దారు బాబు, ఎంపిడిఓ రామనాథరెడ్డి, ఎంఇఓ రాజేంద్రప్రసాద్, మండల స్థాయి ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## రహదారి భద్రతా మాసోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి

చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త:



జాతీయ రహదారుల భద్రతా మాసోత్సవాల వాకతాన్‌ను శనివారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ప్రారంభించారు. చిత్తూరు గాంధీ సర్కిల్ ఆవరణలో వాకతాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రహదారి భద్రతా నియమాలను కచ్చితంగా పాటించి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి సహకారం అందించాలన్నారు. రహదారి భద్రతా నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం తక్కుగా వుంటుందన్నారు. ఈ ర్యాలీ దర్గా సర్కిల్ వరకు సాగింది. డిటిసి నిరంజన్‌రెడ్డి, ఆర్డీఓలు, ఎంవిఐలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా అభివృద్ధి సిఎం ధ్యేయం

గంగాధర నెల్లూరు, జనవరి 27 ప్రభాతవార్త:



మహిళా అభివృద్ధి సిఎం ధ్యేయమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నిర్వహించిన నాలుగవ విడతమహిళా సంఘాలకు ఆసరా పథకం మంజూరు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నవరత్నాల ద్వారా అన్నింటిని నెరవేర్చారని, దీనిలో భాగంగా నేడు ఈ మండలంలో 1083 మహిళా సంఘాలకు 1548,34 కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనంతరం ఆసరా చెక్కును పిడి తులసితో కలసి మహిళలకు అందించారు ఎపిఎం చిరంజీవి నాయకులు చిన్నబ్బ రెడ్డి, వెంకట రెడ్డి, గుణశేఖర్ రెడ్డి హరిబాబు, సుబ్రమణ్యం యాదవ్‌లతో పాటు పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పంచాయతీకార్యదర్శి రవినాయక్‌కు పురస్కారం

శాంతిపురం, జనవరి 27 ప్రభాతవార్త



గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను దండికుప్పం పంచాయతీకార్యదర్శిరవినాయక్‌కు ఉత్తమ పురస్కారం లభించింది. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ చేతుల మీదుగా ఆయన అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అవార్డు రావడం తనపై మరింత బాధ్యత పెంచిందని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తానని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కుప్పంరూరల్, జనవరి 27 ప్రభాతవార్త

స్థానిక డికెపల్లి సర్కిల్ వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో చలపతి అనే వ్యక్తికి తీవ్రగాయాలయ్యాయి. మరో ఇద్దరికి సైతం గాయాలయ్యాయి. 108సిబ్బంది చలపతిని చికిత్స నిమిత్తం కుప్పం పిఇఎస్‌కు తరలించారు. ఈ సంఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పరిమళించిన మానవత్వం..

– అనాథమహిళ మృతదేహంకు మాజీ సర్పంచ్‌చే అంత్యక్రియలు

కుప్పంరూరల్, జనవరి 27 ప్రభాతవార్త



మున్సిపల్ పరిధి డికెపల్లి మాజీ సర్పంచ్ మణి మరోమారు తనలోని మానవత్వాన్ని చాటుకున్నారు. నాలుగు రోజుల క్రితం గుర్తు తెలియని మహిళ రైలు కిందపడి మృతి చెందిన విషయం విదితమే. అయితే ఈమెకు సంబంధించిన వారు ఎవరూ రాలేదు. దీంతో కుప్పం రైల్వే హెడ్ కానిస్టేబుల్ నాగరాజు మాజీ సర్పంచ్ మణికి సమాచారం ఇవ్వడంతో ఆయన ముందుకు వచ్చి అనాథ మహిళ మృతదేహానికి డికెపల్లి చెరువు సమీపంలోని స్మశానంలో అంత్యక్రియలు నిర్వహించారు. మాజీ సర్పంచ్ మణిని పలువురు అభినందించారు.

## ఉత్తమ సేవలు అందించిన ఎంపిడిఓ, ఎస్ఐలకు ప్రసంశాపత్రాలు



గుడిపాల, జనవరి 27 ప్రభాతవార్త: సేవలు అందించిన ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్‌లు చిత్తూరు పోలీస్ పెరేడ్ గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రసంశాపత్రాలు అందుకొన్నారు. అలాగే గుడిపాల విఆర్ఓ శోభన్‌బాబు, చిత్తపార సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ జగత్‌లకు కలెక్టర్ ప్రసంశాపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్‌లు మాట్లాడుతూ ప్రజలకు చేసిన సేవలకు తమను జిల్లా అధికారులు గుర్తించి ప్రసంశించారని, ఇకపై మరింత మెరుగైన సేవలను ప్రజలకు అందించేలా చూస్తామని వారు పేర్కొన్నారు. కలెక్టర్, ఎస్పీల నుండి ఉత్తమ సేవలకు ప్రసంశా పత్రాలు అందుకొన్న ఎంపిడిఓ రాజశేఖర్‌రెడ్డి, ఎస్ఐ రామ్మోహన్‌లను అధికారులు అభినందించారు.

## త్వరితంగా స్పందన భవన నిర్మాణం

– జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి ఆదేశం



చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న స్పందన భవన నిర్మాణాలను త్వరితంగా నాణ్యతతో పూర్తి చేయాలని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కలెక్టరేట్‌లో జరుగుతున్న స్పందన భవన నిర్మాణాలను జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జడ్పీ సిఇఓ మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి క్షేత్ర స్థాయిలోని సమస్యలను తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సుదూర ప్రాంతాల నుండి ప్రతి సోమవారం కలెక్టరేట్‌కు వస్తారని, ప్రభుత్వం స్పందన సమస్యలను సత్వరం పరిష్కరించడానికి పూర్తి స్థాయిలో ప్రత్యేక భవనం నిర్మించాలని నిర్ణయించడంతో ఈ మేరకు కలెక్టరేట్‌లో స్పందన కోసం ప్రత్యేక భవనం నిర్మిస్తున్నామని, ఈ భవనంను నాణ్యతతో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను జడ్పీ సిఇఓ ఆదేశించారు.

## హైకోర్టు కమిటీ దృష్టికి చిత్తూరు న్యాయవాదుల సమస్యలు

– రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆరవు రాఘునందనరావు



చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: చిత్తూరు న్యాయవాదుల సంఘం సభ్యుల సమస్యలను హైకోర్టు కమిటీ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, చిత్తూరు జిల్లా పరిపాలనా న్యాయమూర్తి జస్టిస్ రావు రాఘునందనరావు అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.భీమారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి డాక్టర్ ఐ.కరుణకుమార్‌లతో కలిసి చిత్తూరు న్యాయ వాదుల సంఘ సభ్యుల ఆహ్వానం మేరకు హైకోర్టు జడ్జి చిత్తూరు న్యాయవాదుల సంఘ భవనంను సందర్శించారు. ఆయన మాట్లాడుతూ ఎ ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని వివిధ న్యాయవాదుల సంఘాల సభ్యులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను తాను హైకోర్టు కమిటీ దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా చిత్తూరు న్యాయవాదుల సంఘ అధ్యక్షులు రాజేంద్రరెడ్డి, కార్యదర్శి ఆశోక్‌యాదవ్, న్యాయవాదుల క్రమశిక్షణ సంఘ అధ్యక్షులు నల్లారి ద్వారకనాథరెడ్డితో పాటు మదనపల్లి, పీలేరు, సత్యవేడు, తంబళ్ళపల్లి న్యాయవాదుల సంఘ సభ్యులు హైకోర్టు జడ్జిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడిచిత్తూరుజిల్లాలోనిన్యాయమూర్తులు, న్యాయవాదులు, న్యాయవాదులసంఘాలసభ్యులు పాల్గొన్నారు.

## సివిల్ జడ్జిగా బంగారుపాళ్యం వాసి

బంగారుపాళ్యం, జనవరి 27 ప్రభాతవార్త:



చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండలం ముంగరమడుగు గ్రామంకు చెందిన మత్యం రోహిత్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. శుక్రవారం రాష్ట్ర హైకోర్టు విడుదల చేసిన సివిల్ జడ్జి ఫలితాల్లో ఓపెన్ కేటగిరి కింద రోహిత్ ఎంపికయ్యారు. ఇతను బంగారుపాళ్యం సరోజని హైస్కూల్‌లో ప్రాథమిక విద్య అభ్యసించాడు. తిరుపతి బ్రిలియంట్ స్కూల్ నందు ప్రాథమికోన్నత విద్య పూర్తి చేసి విజయవాడలో ఇంటర్మీడియేట్ చదివారు. అనంతరం తిరుపతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ లా కళాశాలలో లా పూర్తి చేశారు. 20-23 సంవత్సరంలో రాష్ట్ర హైకోర్టు నిర్వహించిన సివిల్ జడ్జి పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం విడుదలైన ఫలితాల్లో మత్యం లోహిత్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఇతని తండ్రి మత్యం దేవానంద్ తిరుపతి ఎయిడ్స్ లెప్రసీ వైద్యశాలలో సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. మారుమూల గ్రామంకు చెందిన మత్యం రోహిత్ జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పట్ల ముంగర మడుగు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## బంగారుపాళ్యం కార్యదర్శికి సన్మానం

బంగారుపాళ్యం, జనవరి 27 ప్రభాతవార్త: జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవలు అందించిన బంగారుపాళ్యం గ్రామ కార్యదర్శి శంకరయ్యకు కలెక్టర్ సగిలి షన్మోహన్ ప్రసంశాపత్రం అందజేశారు. శనివారం స్థానిక గ్రామ సచివాలయంలో అవార్డు పొందిన కార్యదర్శి శంకరయ్యను సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్ కామరాజులు ఘనంగా సన్మానించారు. అలాగే వార్డు సభ్యులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు ఆయన సేవలను కొనియాడారు. ఉద్యోగరీత్యా మరింత సేవలు అందించి ఉత్తమ అధికారిగా పేరు గడించాలని సర్పంచ్ ఉమాదేవి కృష్ణమూర్తి కోరారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## గంగమ్మ సేవలో ఆర్టీసీ విజిలెన్స్ అధికారి



బోయకొండ(చౌడేపల్లి), జనవరి 27 ప్రభాతవార్త

శక్తిస్వరూపిణీ బోయకొండ గంగమ్మను ఆర్టీసీ విజిలెన్స్ డిఎస్‌పి ధర్మతేజ దర్శించుకొన్నారు. ఛేర్మన్ నాగరాజరెడ్డి, ఇఓ చంద్రమౌళిలు ఆయన్ను ఆలయ మర్యాదలతో ఆహ్వానించి అమ్మవారి దర్శనభాగ్యం కల్పించారు. అనంతరం వేదపండపంలో పండితాశీర్వచనం, అమ్మ వారి పవిత్ర తీర్థ ప్రసాదాలందించి సత్కరించారు. శక్తిక్షేత్రం బోయకొండ ఆలయానికి తరలివచ్చే యాత్రీ కుల సౌకర్యార్థం మరిన్ని ఆర్టీసీ సర్వీసులు ప్రారంభించాలనినాగరాజరెడ్డిఆర్టీసీఅధికారిధర్మతేజను కోరారు. ఆలయ అధికార, అర్చక, సిబ్బంది పాల్గొన్నారు.

## " రా...కదలిరా..."కు తరలిన పసుపు దళం

చౌడేపల్లి, జనవరి 27 ప్రభాతవార్త



మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీలేరులో తలపెట్టిన రా...కదలిరా...కార్యక్రమానికి మండలం నుంచి తేదేపా నాయకులు తరలి వెళ్ళారు. ఆపార్టీ మండలాధ్యక్షుడు గువ్వల రమేష్‌రెడ్డి ఆధ్వర్యంలో పసుపుదళంబయలుదేరింది. యువతరంతేదేపావైపు వున్నారనీ, రాబోయేఎన్నికల్లోరాష్ట్రంలోతెలుగుదేశం పార్టీవిజయం ఖాయమని ధీమా వ్యక్తం చేసారు. మండలంలోని తేదేపా, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశేష పూజలందుకున్న ప్రసన్న ఆంజనేయస్వామి

రాజనాలబండ(చౌడేపల్లి), జనవరి 27 ప్రభాతవార్త

సత్యప్రమాణాలకు పేరుగాంచిన రాజనాలబండ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయంలో విశేష పూజలు జరిగాయి. టిటిడి స్వాధీన పరచుకొన్న తొలి శనివారం కావడంతో ఆలయ అర్చకుడు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో స్వామివారికి విశేషాభిషేకం, అలంకరణగావించారు. రాష్ట్రం నుంచి కాకుండా ఇతర ప్రాంతాల నుంచి తరలివచ్చి పలువురు సత్యప్రమాణాలు చేయగా, మరికొందరు వాయిదా వేసుకొని వెళ్ళారు. టిటిడి టెంపుల్ ఇన్స్‌స్పెక్టర్ బాబు, భక్తులు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు దాతల సాయం సద్వినియోగం చేసుకోవాలి

వెదురుకుప్పం, జనవరి 27 ప్రభాతవార్త :



విద్యార్థులు దాతల సాయం సద్వినియోగం చేసుకుని ఎదగాలని దేవళంపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లీలవతి సూచించారు. మత్రిపల్లెకు చెందిన అనిల్ కుమార్, రమ్యకృష్ణ దంపతులు తమ కుమారుడు నిశ్చల్‌ఆనందర్ పుట్టిన రోజును పురస్కరించుకుని ప్రాథమిక, అంగన్వాడీ విద్యార్థులకు శనివారం విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. దాతల సాయం ఉపయోగించుకుని విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. దాతలు విద్యా సామాగ్రితో పాటు పేట్లు, గ్లాసులు పంపిణీ చేశారు. దాతలను ప్రధానోపాధ్యాయురాలు దుశ్శాలువతో ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యా కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణస్వామిని విమర్శించడం తగదు

వెదురుకుప్పం, జనవరి 27 ప్రభాతవార్త :

రాజకీయాలలో ఓనమాలు నేర్వని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి థామస్ ఉపముఖ్యమంత్రి నారాయణస్వామిని విమర్శించడం తగదని, స్వామి రాజకీయ చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని వైఎస్ఆర్‌సిపీ జెసిఎస్ మండల కన్వీనర్ బట్టే సుబ్రమణ్యం ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ శుక్రవారం జరిగిన జయహో బిసి సమావేశంలో థామస్ తన స్థాయికిమించి మాట్లాడటం సరికాదని ఖండించారు. ఎమ్మెల్యే టిక్కెట్టు కోసం చంద్రబాబుకు 30 కోట్ల రూపాయలు ముట్టజెపి ఇన్‌ఛార్జీగా ప్రకటించుకున్న విషయం మరిచారా ... అని ఆరోపించారు. ఇసుక మాఫీయ, ఎర్రచందనం అక్రమ రవాణా, అక్రమ సంపాదన చేసే నాయకులను ప్రోత్సహించవలసిన అవసరం డిప్యూటీ సిఎంకు లేదని స్పష్టం చేశారు.

## మున్సిపల్ మీట్ వాయిదా

చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: చిత్తూరు మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మేయర్ అముద అధ్యక్షతన శనివారం జరుగాల్సిన మున్సిపల్ సర్వసభ్య సమావేశం వాయిదా పడింది. వాయిదా పడిన మున్సిపల్ మీట్‌ను న్విహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని కమీషనర్ డాక్టర్ జె.అరుణ ఓ ప్రకటనలో తెలిపారు.

# గూడూరు డివిజన్

గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి నియోజకవర్గాలు

## సిఎం జగన్ పాలనలో కార్మికులకు తీవ్ర నష్టం

టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త



జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత వైసిపి ప్రభుత్వం తీసుకున్న ప్రభుత్వ పాలసీల ద్వారా కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు విమర్శించారు. తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్మిక చైతన్య బస్సు యాత్ర గూడూరుకు చేరుకున్న సందర్భంగా స్థానిక టిడిపి నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. గూడూరు పట్టణంలోని పాత బస్టాండ్ సెంటర్ వద్ద తెలుగు నాడు ట్రేడ్ యూనియన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రఘురాం రాజు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న ఇసుక పాలసీ ద్వారా నిర్మాణ రంగంలోని కార్మికులు తీవ్రంగా నష్టపోయారనిఆరోపించారు. ఆనాటి నుండి నేటి వరకు వైసిపి ప్రభుత్వం నిర్ణయాల కారణంగా కార్మిక లోకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింధుజ, చంగల్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## ఈకేవైసి చేయించేందుకు వినియోగదారుల ఇక్కట్లు

బాలాయపల్లి, జనవరి 27, ప్రభాతవార్త



భారత్ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఆధార్ – గ్యాస్ ఈకేవైసి చేయించుకోనేందుకు తీవ్రంగా వినియోగదారులు నిరీక్షించిన గ్యాస్ ఏజెన్సీ వద్ద తీవ్రంగా నిరీక్షణ చేశారు. ఈకేవైసి సర్వర్ పనిచేయకపోవడంతో, తగినంత సాంకేతిక అవగాహన లేని సిబ్బంది లేకపోవడంతో గంటల కొద్ది ఎదురుచూపులతో అవస్థలు పడ్డ మహిళలు, వృద్ధులు, ఇళ్లలో పనులు మానుకొని పీకేవైసీ చేయించుకునేందుకు వచ్చామని వారు వాపోయారు. గ్యాస్ ఏజెన్సీ వద్ద గంటలు తరబడి మహిళలు, వృద్ధులు ఇబ్బందులు పడ్డారు.

## చేతి వృత్తుల వారికి అండగా నిలుస్తా

జంజం తేజవతి



వెంకటగిరి, జనవరి 27, ప్రభాతవార్త

చేతి వృత్తుల వారికి అండగా ఉంటానని జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక నియోజకవర్గం అభ్యర్థి జంజం తేజవతి తెలిపారు. వెంకటగిరిలోని పద్మశాలి కళ్యాణ మండపంలో ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ నుంచి వెంకటగిరి అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను నియమించినట్లు తెలిపారు. జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ అధ్యక్షుడు అవ్వరు మల్లికార్జున, రాష్ట్ర అధ్యక్షుడు నీలురు రుషింగప్ప, పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ శీలం వెంకటేశ్వర్లు నా మీద నమ్మకం ఉంచి అభ్యర్థిగా పెట్టినట్లు తెలిపారు.

## విద్యతో పాటు క్రీడల పట్ల శ్రద్ధ చూపాలి : ఎంపిడిఓ

వెంకటగిరి, జనవరి 27, ప్రభాతవార్త



విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు పట్ల శ్రద్ధ చూపాలని ఎంపిడిఓ విజయలక్ష్మి తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో నియోజకవర్గం ఆడదాం ఆంధ్ర ఆటల పోటీలు శనివారం ముగిశాయి. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర ఆటలు పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం మానసిక ఉల్లాసానికి ఆటలు ఎంతగానో ఉపయోగపడుతాయని చెప్పారు. విజయం సాధించిన టీములను అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఈటీలు పాల్గొన్నారు.

## రైతులు ఈక్రాప్ నమోదు చేసుకోవాలి

### జిల్లా వ్యవసాయాధికారి ప్రసాద్‌రావు

కోట, జనవరి 27 ప్రభాతవార్త



జిల్లాలోని రైతాంగం తక్కువ పెట్టుబడులతో అధిక లాభాలు పొందే పంటలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి ప్రసాదరావు పిలుపునిచ్చారు. శనివారం కోట మండలంలోని నెల్లూరుపల్లి కొత్తపాళెం, కొక్కుపాడు, వెంకన్నపాళెం , రైతు భరోసా కేంద్రాల ద్వార జరిగిన వరి పంట ఈ క్రాప్‌లో నమోదు అయిన రైతుల వివరాలను పరిశీలించారు. ప్రతి రైతు ఈ రబీ సీజన్ లో సాగు చేసిన ప్రతి పంటను నమాదు చేయించుకోవాలన్నారు. రైతులకు ఉచిత పంటల భీమా పథకం వర్తిస్తుందన్నారు. పట్టాదారు రైతులే కాకుండా కౌలు రైతులు కూడా ఈ క్రాప్ పంటను నమోదు చేసుకోవచ్చాన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులను రైతు భరోసా కేంద్రాల నుంచి పంపిణీ ఎయడం జరుగుతుందన్నారు. పరిశీలించారు.

రైతులకు ప్రభుత్వం నుంచి సబ్సిడీ పొందలంటే ప్రతి రైతు తమ పంటలను ఈ క్రాప్ చేయించుకోవాలని సూచించారు. రైతు ఏంతో శ్రమకోర్చి పండించిన పంటలను విక్రయించుకోవాలన్న ఈక్రాప్ నమోదు తప్పనిసరి అన్నారు. ఆయన వెంట కోట మండల వ్యవసాయాధికారి నిరంజన్ కుమార్, తదితరలు ఉన్నారు.

## వెంకయ్యనాయుడుకు అభినందనలు

కోట, జనవరి 27 ప్రభాతవార్త



దేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూష అందుకున్న మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడను రాష్ట్ర భాజపా మాజీ కార్యదర్శి, కుమారికోటీశ్వరరావు అభినందించారు. హైదరాబాద్‌లోని శనివారం వెంకయ్యనాయుడుకు నివాసంలో కోటీశ్వరరావు కలిసి పుష్ప గుచ్ఛాని అందచేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా కోటీశ్వరరావు మాట్లాడుతూ రాజకీయాల్లో స్వయం కృషితో నాయుడు ఎదిగారన్నారు. తెలుగువారు గర్వించి స్థాయికి చేరుకున్నారన్నారు. వెంకయ్యనాయుడు పద్మ విభూషణ పురస్కారం తో భారత ప్రభుత్వం సత్కరించడం గౌరవించడం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. వెంకయ్యనాయుడుతో కలిసి 30 సంవత్సరాల క్రితం నెల్లూరు జిల్లాలో ఏన్నో కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగిందని కోటీశ్వరరావు గుర్తు చేశారు.

## సాధికారిత బస్సు యాత్రపై పల్లెల్లో డిఆర్ పర్యటన

కోట, జనవరి 27 ప్రభాతవార్త



కోటలో నేడు జరిగే సామాజిక సాధికారిత బస్సు యాత్ర కు జనసమీకరణ పై వైకాపా సిఈఇ సభ్యులు కొడవలూరు ధనుంజయరెడ్డి జన సమీకరణ కొరకు పలెల్లో పర్యంటించారు. శనివారం ఊనుగుంటపాళెం, చంద్రశేఖపురం, రుద్రవరం, గూడలి, మద్దాలి, మద్దాలి కండ్రిగ, చిట్టేడు, తదితర గ్రామాల్లో సుడిగాలి పర్యటన జరిపారు. వైకాపా కార్యకర్తలను కలుసుకుని బస్సు యాత్ర విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సామాజిక విప్లవాన్ని తీసుకొచ్చే కార్యక్రమంలో భాగంగా బస్సు యాత్ర కార్యక్రమాలు చేపడుతున్నారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కోట, వాకాడు, చిట్టమూరు మండలాలకు కేంద్రమైన కోటలో బస్సు యాత్ర చేపడుతున్నట్లు వివరించారు. 58 నెలల కాలంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి అమలుపరిచిన సంక్షేమ పథకాలే మళ్లీ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన దీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి దాసరి అంజమ్మ, జెడ్పిటిసి కోటయ్య, చేవూరి నాగేశ్వరరావు, కోటా రెడ్డి, సుబ్రమణ్యం, నాగుర్ యాదవ్, శ్రీనివాసులు, మస్తాన్, సర్పంచ్ చెముదుగుంట చెంగయ్య, మహిళా నాయకురాలు శేషమ్మ, తదితరులు ఉన్నారు.

## నేడు తడలో మంత్రి రోజా పర్యటన

తడ, జనవరి 27 ప్రభాతవార్త

తిరుపతి జిల్లా తడ మండలం భీములవారిపాలెం వద్ద ఆదివారం రాష్ట్ర మంత్రి ఆర్.కె.రోజా పర్యటించనున్నారు. ఏపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో పులికాట్ సరస్సు వ్యూ రిసార్ట్‌ను ఆమె ప్రారంభించనున్నారు.

## శ్రీకృష్ణదేవరాయలు జయంతి



సూళ్లూరుపేట, జనవరి 27 ప్రభాతవార్త

సూళ్లూరుపేటలోని బలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీకృష్ణదేవరాలు జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా శ్రీకృష్ణదేవరాయల చిత్ర పటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాయలసీమ బలజ మమసభ కార్యదర్శి నాదన శాంతి కుమారి మాట్లాడుతూ రాష్ట్రంలోని బలిజలకు ప్రత్యేకమైన గుర్తింపు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కొండేయులు, పసుపులేటి ఉష, దీలిప్, ఎలమందయ్య, తన్నీరు శేషగిరిరావు, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి దంపతులకు పేటలో ఘనస్వాగతం

సూళ్లూరుపేట, జనవరి 27 ప్రభాతవార్త



రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఆయన సతీమణి ప్రశాంతిలకు శనివారం చెంగాళమ్మ ఆలయం వారు ఘనంగా స్వాగతం పలికారు, ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేశారు. వేమిరెడ్డి దంపతలు అమ్మ వారికి కొబ్బరికాయాలు కోట్టి మ్కొలు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆళ్ల శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

## .అదుపుతప్పి బైక్ బోల్తా

వ్యక్తికి తీవ్ర గాయాలు

చిల్లకూరు, జనవరి 27, ప్రభాతవార్త



మండల పరిధిలోని కోట క్రాస్ రోడ్డు సమీపంలో ఎన్ఆర్ న్యూస్ ఛానల్ రిపోర్టర్‌గా పనిచేస్తున్న దినకర్ నాయుడుపేట వైపు నుండి గూడూరుకు వస్తున్న క్రమంలో వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో దినకర్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం 108 సహాయంతో గూడూరు బ్రాంచ్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు.

## రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో సరుకుల పంపిణీ

గూడూరు, జనవరి 27, ప్రభాతవార్త



గూడూరులోని డిఎస్ఆర్ కమ్యూనిటీ హాల్‌లో రోటరీ వెస్ట్ క్లబ్ ఆధ్వర్యంలో, రోటేరియన్ బొమ్మిడి శ్రీనివాసులు దాతృత్వంతో దివ్యాంగుల భరోసా కార్యక్రమంలో భాగంగా దివ్యాంగులకు, నిరుపేదలకు నెలకు సరిపడా సరుకులను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న సీనియర్ రోటేరియన్ ఎల్లసిరి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ వెస్ట్ క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడుతూ ఈ కార్యక్రమానికి బొమ్మిడి శ్రీనివాసులు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని అన్నారు. వెస్ట్ క్లబ్ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రతి నెల 27వ తేది పేదలకు సరుకులు అందించటం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డితో పాటు బొమ్మిడి శ్రీనివాసులు, రాఘవరెడ్డి, పిఎం రావు, విజయభాస్కర్ రెడ్డి, డివి సుబ్రమణ్యం, తాళ్లూరి శ్రీనివాసులు, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు ప్రశంసాపత్రం

శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త



స్విమ్స్‌లో ఐసియు, మరియు ఎమర్జెన్సీ నెఫ్రాలజీ విభాగంలో స్టాఫ్‌నర్సుగా పనిచేస్తున్న శ్రీకాళహస్తికి చెందిన పి.హరిత 75వ గణతంత్ర దినోత్సవ వేడుక ల్లో భాగంగా స్విమ్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్విమ్స్ అధికారులు చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. ఈసందర్భంగా పలువురు ఆమెను అభినందించారు. ఈసందర్భంగా హరిత మాట్లాడు తూ ప్రశంసాపత్రం అందుకోవడం సంతోషంగా ఉందని దీంతో తనపై బాధ్యత మరింత పెరిగింద న్నారు. రోగులకు మెరుగైన సేవలు అందించడంలో ముందుంటానని ఉన్నతాధికారుల సూచనల మేరకు ముందుకెళ్తానన్నారు.

## నేడు విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త

పట్టణంలోని ధర్మరాజులగుడి సమీపంలో ఉన్న విద్యుత్‌సబ్‌స్టేషన్‌లో నేడు బిల్లులు చెల్లించవచ్చని విద్యుత్‌శాఖ ఎఎఓ బి.నాగేశ్వరరావు ఒప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కౌంటర్లు అందుబాటులో ఉంటాయని విద్యుత్‌శాఖ కార్యాలయంలో వినియోగదారులు బిల్లులు చెల్లించవచ్చని తెలిపారు.

## మహిళపై దౌర్జన్యం-పోలీసులకు పిర్యాదు

తొట్టంబేడు, జనవరి 27 ప్రభాతవార్త

రాజీవ్‌నగర్‌లో నివాసం ఉంటున్న షేక్‌శ్రీను భార్య ఆకుల నాగమణి పిచ్చాటూరు రోడ్డులోని స్వామిమెస్ పక్కన రోడ్డుపై త్రోపుడు బండి పెట్టుకుని ఎండుచేపల వ్యాపారం చేసుకుని తద్వారా జీవిస్తోంది. ఆమె భర్త మృతిచెందడంతో ఆమెతోపాటు కుమార్తె ఎండుచేపల వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అయితే రోడ్డు వెనుక భాగంలో తన ఇళ్ళుకు స్లాబు వేసుకుని జీవనం సాగిస్తున్నానన్నారు. అయితే ఇది గిట్టని కొందరు తనపై దాడిచేసి తన ఇంటి ముందు ఉన్న స్థలంలో తాను వ్యాపారం చేసుకోకుండా దుకాణంపైకి వచ్చి తనను కొట్టి దౌర్జన్యం చేశారని పోలీసులకు ఫిర్యాదుచేసింది.

## ప్రమాదాలను నివారించాలంటే శిరస్త్రాణం ఒక్కటే మార్గం

శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త



జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం ఆర్టీవో దామోదర్‌నాయుడు విక్రమ్ కళాశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ తప్పిదం వల్ల అధికశాతం రహదారి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని తగిన జాగ్రత్తలు పాటించి రహదారి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న రహదారి ప్రమాదాల్లో అధికశాతం మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వల్ల, మద్యం సేవించి వాహనాలు నడపడం, వాహనాలు నడిపేటప్పుడు సెల్‌ఫోన్‌లు వాడకం వల్ల ఎక్కువ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు సీటుబెల్టు తప్పక ధరించాలన్నారు. అనంతరం విక్రమ్ కళాశాల నుంచి ప్రజలకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణ ప్రజలకు కరపత్రాలను పంపిణీచేశారు. కార్యక్రమంలో రవాణాశాఖ మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మార్కండేయ తీర్థం పనులను పరిశీలించిన చైర్మెన్

శ్రీకాళహస్తి రూరల్, జనవరి 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తిమండలం వేయి లింగాల కోన వద్ద చేపట్టిన అభివృద్ధి పనుల వేగం పెంచాలని ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇంజనీరింగ్ అధికారులను సూచించారు. శనివారం దేవస్థానం వేయిలింగాల కోన వద్ద మార్కండేయ తీర్థ వంద రోడ్డు పనులు జరుగుతున్నాయి. ఈ పనులను పరిశీలించారు. ఇక్కడ మార్కండేయ తీర్థంను జీర్ణోద్ధారణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ ఆలయ పనులను పూర్తి చేసి కుంభాభిషేకం జరుపుటకు నిర్ణయించారు. దాంతో పనులను చైర్మెన్ ఆకస్మికంగా తనిఖీ చేస్తున్నారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఇక అందమైన వేయిలింగాల కోన జలపాతాన్ని శుభ్రం చేసి ఆధ్యాత్మిక ఉట్టిపడేలా తీర్చి దిద్దాలని సూచించారు. ఇక ఆలయ పరిసరాల్లో వచ్చే ఇతర రాష్ట్రాలభక్తులు నిర్వహించే అన్నదానాలకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో ఎఇఇ పవన్‌కుమార్, బాలాజిలు పాల్గొన్నారు.

## జాతీయ కుటుంబ దినోత్సవం

శ్రీకాళహస్తిరూరల్, జనవరి 27 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ఎల్లంపల్లి గ్రామంలో జాతీయ కకుటుంబదినోత్సవంను ఘనంగా నిర్వహించారు. శనివారం ప్రజాసాధికారిక ట్రస్టు, ఎస్ఓఎస్ విలేజ్ సంస్థలు సంయుక్తంగా కార్యక్రమాలను నిర్వహించారు. ట్రస్టు రిసోర్స్ పర్సన్ సురేష్ మాట్లాడుతూ విద్యతోనే పేదరికం నిర్మూలించవచ్చునని అన్నారు. ప్రతి ఒక తల్లిదండ్రి తమ పిల్లలను పాఠశాలలకు పంపి విద్యాబోధన చేయించాలన్నారు. బాలల హక్కులు, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి తెలియజేసారు. ఎస్ఓయస్ బ్యాకు కోఆర్డినేటర్ మునిరత్నం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు బాలలకు చేపట్టిన కార్యక్రమాలను సాయంత్రం వేళ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి వారి విద్యకు తోడ్పడుతున్నామన్నారు. మహిళా కోఆర్డినేటర్ జీనత్ మాట్లాడుతూ మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబం మొత్తం విద్యావంతులౌతారని వివరించారు.

## శివరాత్రి ఉత్సవాలకు పూజా సామాగ్రి కొటేషన్లకు ఆహ్వానం

తిరుచానూరు, జనవరి 27, ప్రభాతవార్త

తిరుచానూరు పరాసరేశ్వర స్వామి ఆలయ శివరాత్రి ఉత్సవాలకు విడిపువ్వులు, పూజా సామాగ్రి పుష్పాలకరణలకు కొటేషన్లను గుత్తేదారులను కోరుతూ ఆలయ కార్యనిర్వాహక అధికారి మమత ఆహ్వానించారు. ఆలయ ఈఓ మమత మాట్లాడుతూ తిరుచానూరులోని పరాసరేశ్వర స్వామి వారి ఆలయంలో శివరాత్రి ఉత్సవాలు మార్చి 8 నుండి మార్చి 10వ తేది వరకు వైభవంగా నిర్వహించనున్నారని తెలిపారు. ఇందులో భాగంగా స్వామి వారికి విడిపువ్వులు, మాలలు, ఆలయం లోపల అలంకరణ, స్వామి అమ్మవార్లకు కళ్యాణోత్సవం, స్టేజ్ అలంకరణకు విడిపువ్వులు, పసుపు, కుంకుమ, జాకెట్లు, కండువా, టెంకాయలు, లడ్డూ ప్రసాదము, సప్లై చేయుటకు ఆశక్తి కలిగిన గుత్తేదారుల నుండి కొటేషన్లు కోరారు.

## తెలుగు సినిమా భక్తి పాటల్లో ఎంతో సాహిత్యముంది

వీసి ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి

తిరుపతి క్రీడా, జనవరి 27, ప్రభాతవార్త



ఎస్వీయూ విశ్రాంత తెలుగు ఆచార్యులు, తితిదే కల్యాణోత్సవ స్పెషల్ ఆఫీసర్ ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి రచించిన తెలుగు సినిమా భక్తి పాటలు గ్రంథాన్ని వీసీ ఆచార్య వి. శ్రీకాంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి సప్తతి శుభ సందర్భంగా విశిష్ట అతిథి ఆచార్య శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలుగుసినిమా భక్తి పాటల్లో ఎంతో సాహిత్యముందన్నారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందించడానికి ఇలాంటి భక్తి పాటలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. సభాధ్యక్షులు తెలుగు అకాడమి పూర్వ డైరెక్టర్, ఎస్వీయూ పూర్వ రిజిస్ట్రార్ ఆచార్య జె. ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ చంద్రశేఖర్ రెడ్డి ఎన్నో గ్రంథాలు రచించి మంచిపేరును, గుర్తింపును తెచ్చుకొన్నారని, ఆచార్యులుగా ఎంతో నిబద్ధతతో పని చేశారన్నారు. అతిథులను ఆచార్య పేట శ్రీనివాసులు రెడ్డి పరిచయం చేయగా, ఈ గ్రంథాన్ని ఆకుల మల్లీశ్వరావు సమీక్షించారు. 70 ఏళ్ల పూర్తి అయిన సందర్భంగా ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఆచార్య ఉగ్రాణం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సినిమా పాటల మీద ఇంకా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. భక్తి పాటలు రాసిన సినీ కవులను గురించి ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎ. పాపారావు, ఎస్వీయూ పాలక మండలి సభ్యులు ఆచార్య భూమన సుగుణారెడ్డి, ఆచార్య పి. నరసింహారెడ్డి, తెలుగు శాఖాధ్యక్షురాలు ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ, కె. మునిరత్నం, పి. ఆది నారాయణ రెడ్డి, భూమన జనార్దన్ రెడ్డి, ఉగ్రాణం రాకేష్, డా. మళ్ళా పెంచల ప్రసాద్‌లు ప్రసంగించారు.

## తెలుగుదేశంను గెలిపించండి

నగరి ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాది - గాలి భానుప్రకాష్

నగరి, జనవరి 27 ప్రభాతవార్త:



తెలుగుదేశం పార్టీని గెలిపించండని ప్రజల సమస్యలు తీర్చే బాధ్యత నాదని నగరి టీడీపీ ఇన్‌చార్జి గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. శనివారం నగరి మున్సిపాలిటీ 3వ వార్డులో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం ఆయన ఆధ్వర్యంలో జరిగింది. ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక సమస్యలపై ఆరా తీస్తూ బాబు గ్యారెంటీ పథకాల కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ నగరిలో రెండు సార్లు గెలిచినా నగరిలో జరిగిన అభివృద్ధి శూన్యమని తెలిపారు. ప్రతి ఇంట్లో బాదుడే బాదుడు కనబడుతోంది, వినబడుతోంది, వైసీపీ పోతేనే ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. రాష్ట్రానికి, నగరికి పట్టిన దరిద్రం పోవాలంటే సైకిల్ ప్రభుత్వం రావాలని ఆయన తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చిన సూపర్-6 పథకాల ద్వారా ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళుతున్నామని, ఈ పథకాల ద్వారా కుటుంబంలోని ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరుతుందన్నారు. ప్రజల్లో తీవ్ర వ్యతిరేక మొదలైందని జగన్మోహన్‌రెడ్డికి అర్థమైపోయిందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అలాగే ఇంటికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఇలా చంద్రబాబు విడుదల చేసిన మేనిఫెస్టోలోని అంశాలను వివరించారు. వీరు కేవలం ప్రజల వద్ద ఎలా దండుకోవాలి, సహజ వనరులు ఎలా దోచుకోవడం, వారి ఆస్తులు పెంచుకోవడం అనే ఆలోచన తప్ప ఏ రోజు కూడా నగరిని ఎలా అభివృద్ధి చేయాలి, పేద, సామాన్య ప్రజలను ఆదుకోవాలనే ఆలోచన లేదన్నారు. ప్రజలకి ఈ దొంగ ప్రభుత్వంను తరిమికొట్టే టైం దగ్గరికి వచ్చిందన్నారు. గత ఐదు సంవత్సరాలుగా ఈ రాష్ట్రం వెనుకబడి ఉందని, ఈ రాష్ట్రాన్ని బాగు చేసుకునే బాధ్యత మనపై ఉంది కాబట్టి తప్పని సరిగా 2024 ఎన్నికల్లో తెలుగుదేశంని గెలిపించుకోవాలన్నారు. మనమందరం కూడా ఈ రాష్ట్ర భవిష్యత్‌ని కాపాడుకోవాలని, దొంగల ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి ఇంటికి సాగనంపి సైకిల్ ప్రభుత్వాన్ని తెచ్చుకోవాలని కోరారు.

## షర్మిల సమావేశాన్ని విజయవంతం చేద్దాం

-పిసిసి ప్రధాన కార్యదర్శిచిట్టిబాబు

తిరుపతి, జనవరి 27ప్రభాతవార్త:



పిసిసి చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వైఎస్ షర్మిల రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆదివారం ఉదయం తిరుపతికి విచ్చేస్తున్నట్లు పిసిసి ప్రధాన కార్యదర్శి గౌడపేర చిట్టిబాబు తెలిపారు. తొలిసారిగా విచ్చేస్తున్న వైఎస్ షర్మిలకు కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఘనస్వాగతం పలికేందుకు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. నేటి ఉదయం 9.30గంటలకు రామతులసీ కల్యాణమండపంలో ఉమ్మడి చిత్తూరుజిల్లాతో బాటు తిరుపతి జిల్లా కాంగ్రెస్ పార్టీ నేతలు, కార్యకర్తలు విచ్చేసి సదస్సు విజయవంతం చేయడమేగాక రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ సమావేశానికి ఏఐసిసి కార్యదర్శి జెడి శీలం, సిడబ్ల్యుసి సభ్యులు రఘువీరారెడ్డి, కొప్పులరాజు, గిడుగురుద్రరాజు, ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేస్తారని తెలిపారు.

## నిత్యావసర సరకులు పంపిణీ

ఏర్పేడు, జనవరి 27, ప్రభాతవార్త;



మండలంలోని అంజిమేడు పంచాయతి పోతుమా నగుంట గ్రామంలో 20 మంది నిరుపేద గిరిజనులకు శనివారం ప్రజా సాధికార సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. ప్రజా సాధికార సమితి కార్యదర్శి దేవేంద్ర, ప్రజాప్రగతి ట్రస్ట్ మండల కన్వీనర్ చంద్రశేఖర్, ఆదర్శ సేవా సంస్థ వ్యవస్థాకుడుగ ఁరునాథం, ట్రస్ట్ వ్యవస్థాపకురాలు సైదమ్మ పాల్గొన్నారు.

## మేర్లపాక దళితవాడలో విద్యుత్ సమస్యకు పరిష్కారం

ఏర్పేడు, జనవరి 27, ప్రభాతవార్త;



మండలంలోని మేర్లపాక దళితవాడలో శనివారం ఉదయం విద్యుత్ లోవోల్టేజి కారణంగా విద్యుత్ సమస్య ఏర్పడింది. వెంటనే స్పందించిన సర్పంచి గంగాధర్ ఎలక్ట్రిషియన్ పిలిపించి విద్యుత్ మరమ్మతు చేయించి విద్యుత్ సమస్యను పరిష్కరించారు. ఈసందర్భంగా ప్రజలు ఆయనకు ధన్యవాదములు తెలిపారు.

## వార్త పత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ

వరదయ్యపాలెం, జనవరి 27, ప్రభాతవార్త



వరదయ్యపాలెం మండలం లోకా ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ లోకేష్ దాసాజి వారి చేతులు మీదుగా వార్త దినపత్రిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల యొక్క సమస్యల పట్ల పరిష్కారాన్ని చూపుతూ ఇప్పటికీ నిజాయితీగా ప్రజల పక్షాన నిలబడేపత్రిక. వార్తాపత్రిక అంటూ పేరు తెచ్చుకుంటున్న వార్తపేపర్ బృందానికి అభినందనలు తెలిపారు.

## ఈ పంట నమోదును వ్యవసాయ సంచాలకులు తనిఖీ

వరదయ్యపాలెం, జనవరి 27, ప్రభాతవార్త



వరదయ్యపాలెం మండలం సంతవేలూరు, సిఎల్ఎన్ పల్లి, కళత్తూరు గ్రామాల్లో పర్యటించి ఈ పంటలో నమోదు చేసిన వివరాలను తనిఖీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు ఏడి ఏ సుబ్రమణ్యం వ్యవసాయ అధికారిణి సుహార్ లత, విస్తరణ అధికారి ప్రవీణ్, వ్యవసాయ సహాయకులు పవన్, జ్యోతి, రెడ్డి ప్రసాద్ రైతులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

తిరుచానూరు, జనవరి 27, ప్రభాతవార్త



అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని తిరుచానూరు పోలీసులు అరెస్టు చేసారు. తిరుచానూరు సిఐ శివప్రసాద్ రెడ్డి సమాచారం మేరకు తిరుపతి ఎస్పి, డిఎస్పిల ఆదేశాల మేరకు అక్రమ మద్యం విక్రయిస్తున్న వారిపై సోదాలు నిర్వహించారు. ఇందులో భాగంగా శనివారం తిరుపతి గ్రామీణ మండలం బ్రాహ్మణపట్టు పంచాయితీకి చెందిన ఎ. మణికంఠ తన ఇంటి ముందే అక్రమంగా మద్యం బాటిల్లు విక్రయిస్తున్నట్లు సమాచారం రావడంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని అరెస్టు చేశారు. అతని నుండి రాయల్ ప్లేస్ బ్రాందీ 10 బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కేసునమోదుచేసిరిమాండ్‌కితరలించారు. ఈకార్యక్రమంలో ఎస్ఐ చిరంజీవి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థిని ఆత్మహత్య



తిరుపతి క్రైం, జనవరి 27, ప్రభాతవార్త

విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న సంఘటన టిటిడి శ్రీనివాసం వెనుక ఉన్న నారాయణ కళాశాలలో చోటు చేసుకుంది. ఎస్ఐ పురుషోత్తం రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణ కళాశాలలో ఇంటర్ ద్వితియ సంవత్సరం ఎంపిసి చదువుతున్న ప్రశాంతి (17) అని తెలిపారు. చంద్రగిరి మండలం, పనబాకంపంచాయితీలోనిఅరిగివారిపల్లికి చెందిన లేజ్ నాగరాజు కుమార్తె అని గతంలో రాసిన పరీక్షలకు మార్కులు తక్కువగా వచ్చి ఫెయిల్ అయినందుకు మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతదేహాన్ని తిరుపతి రుయా మార్చురీకి తరలిం చిన్నట్లు పేర్కొన్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ పరశురామరెడ్డి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు.

## వివాహిత ఆత్మహత్య



తిరుపతి క్రైం, జనవరి 27, ప్రభాతవార్త

క్షణికావేశంలో ఉరివేసుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. ఈస్ట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ పురుషోత్తం రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అశోక్ నగర్ చెందిన జ్యోతిక (23) రెండు సంవత్సరాల క్రితం ధనరాజ్‌తో వివాహం జరిగింది. చీటికిమాటికి చిన్న పాటి గొడవలు జరగడంతో శనివారం ఇంటిలో ఫ్యానుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యులు ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్‌కు ప్రశంసాపత్రం

శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త



జిల్లా కేంద్రంలోని పోలీస్‌పెరేడ్ మైదానంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్‌లో భాగంగా రోగుల యొక్క హెల్త్‌కార్డు రికార్డులను ఆన్‌లైన్‌లో డిజిటలైజేషన్ చేయడంలో ఉత్తమ ప్రతిభ కనపరచినందుకు శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పి.విజయలక్ష్మి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

# తిరుపతి డివిజన్

## రుయా ఆసుపత్రి సిబ్బందికి ప్రశంసా పత్రాలు

తిరుపతి టౌన్, జనవరి 27, ప్రభాతవార్త



75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తిరుపతి రుయా ఆసుపత్రిలో సిబ్బందికి ప్రశంసా పత్రాలను రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసుపత్రిలో ఉత్తమ సేవలు అందించినందుకుగానువారికి ప్రశంసా పత్రాలు అందించినట్లు పేర్కొన్నారు. సిఎస్ఆర్ఎంఓలక్ష్మణ్‌నాయక్, హెల్త్ ఇన్స్పెక్టర్ ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## అరబిందో ఫార్మా ఫౌండేషన్ చే గ్రామీణ ప్రజల

కంటి శస్త్ర చికిత్స నిమిత్తం రవాణా వాహనం అందజేత

తిరుపతి టౌన్, జనవరి 27, ప్రభాతవార్త



తిరుపతిలోని గోవెల్ ట్రస్ట్ ద్వారా నడుస్తున్న శ్రీ వెంకటేశ్వర అరవింద్ కంటి ఆసుపత్రి వారికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ వారు సుమారు 25 లక్షల రూపాయిల విలువ గల రవాణా వాహనాన్ని అరబిందో ఫార్మా ఫౌండేషన్, వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అరబిందో ఫార్మా లిమిటెడ్ కె. నిత్యానంద రెడ్డి చేతులు మీదుగా అరవింద్ ఆసుపత్రి యాజమాన్యానికి శనివారం అందజేసారు. ఈ సందర్భంగా కె. నిత్యానంద రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంత నిరుపేద ప్రజలకు సకాలంలో మెరుగైన ఉచిత కంటి వైద్యం అందించాలనే సంకల్పంతో ఈ వాహనాన్ని అందిస్తున్నామని తెలిపారు. చిత్తూరు, అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లాలో వెనుకబడిన గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను శ్రీ వెంకటేశ్వర అరవింద కంటి ఆసుపత్రి వారు నిర్వహించి, అక్కడ కంటి శస్త్ర చికిత్స కొరకు గుర్తించిన రోగులకు ఉచిత రవాణా నిమిత్తం, ఈ వాహనం ఎంతో ఉపయోగపడుతుందని ఆసుపత్రి జనరల్ మేనేజర్ కేశవ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అరవింద్ ఆసుపత్రి సిబ్బంది డా. శ్రీనాథ్, వాసుదేవ రెడ్డి, అరబిందో ఫార్మా పౌండేషన్ సిబ్బంది, బండి చిరంజీవి రెడ్డి పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను పట్టించిన పాపానికి మాపైనే కేసులా..

టిడిపి నేత నరసింహ యాదవ్ ఆవేదన

తిరుపతి టౌన్, జనవరి 27, ప్రభాతవార్త



తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలలో వైకాపా గెలుపు కోసం, బూతులలో ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేస్తున్న సమయంలో తాము కనిపెట్టి అధికారులకు పట్టించిన పాపానికి నేడు కోర్టు సమన్లు తమకు పంపించారని టిడిపి నేత నరసింహ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేసారు. శనివారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మీడియా సమావేశంలో శ్రీధర్ వర్మ, శాంతి యాదవ్, కృష్ణయాదవ్, వెంకీ, యశ్వంత్ రెడ్డి తదితరులతో కలిసి ఆయన మాట్లాడుతూ బూతుల వద్ద దొంగ ఓట్లు వేస్తున్న సమయంలో తీసిన వీడియో క్లిప్పింగ్స్ తదితర సాక్ష్యాదారాలు తమ వద్ద ఉన్నాయని, అయినా పాలక పార్టీ ఫ్యాన్ గుర్తుపై దొంగ ఓట్లు వేసుకుంటున్న నాయకులపై కేసులు పెట్టకుండా, దొంగ ఓట్లను పట్టించిన తమపైనే కేసులు పెట్టి, నేడు కోర్టు సమన్లను ఫిబ్రవరి 14వ తేది తప్పక హాజరుకావాలని తమకు ఇవ్వడం, ఎంత దిగజారుడు రాజకీయం చేస్తున్నారంటూ, ప్రజాస్వామ్యం కూనీ అయిందని దుయ్యబట్టారు.

## కొత్త శానంబట్లలో ఆర్ఓ వాటర్ ప్లాంట్

తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి భూమిపూజ

చంద్రగిరి, జనవరి 27 ప్రభాతవార్త:



కొత్త శానంబట్ల ప్రజల కోరిక మేరకు తుడా చైర్మన్, ఎంఎల్ఏ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి శనివారంఆర్ఓవాటర్‌ప్లాంట్‌నిర్మాణానికి భూమి పూజ చేశారు. గ్రామానికి చేరుకున్న ఆయనకు ప్రజలు ఘన స్వాగతం పలకడంతో స్పందించిన ఆయన తమ కుటుంబాన్ని ఎంతగానో ఆధరిస్తున్న మీకు ఎప్పటికీ రుణపడి వుంటామన్నారు. శానంబట్ల పంచాయతీ అభివృద్ధికి కట్టువున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు పంచాయతీలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు వివరించారు. తుమ్మలగుంట పంచాయతీకి సమానంగా అభివృద్ధి చేస్తామన్నారు. రూ.9 లక్షల వ్యయంతో ఆర్వో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 2014, 2019 ఎన్నికలలో ఎంఎల్ఏగా నాతండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఆధరించారనీ, 2024 ఎన్నికలలో ఆయన తనయుడుగా నన్ను ఆశీర్వదించాలని కోరారు. ఈ క్రమంలో ఆర్ఓ ప్లాంట్ స్థల వితరణగా చేసిన నరశింహారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మావిళిరెడ్డిగారి హేమేంద్రకుమార్ రెడ్డి, జడ్పీటిసి చిల్లకూరి యుగంధర్ రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, ఎంపిటిసి బుల్లెట్ చంద్రమౌళి రెడ్డి, చంద్రగిరి ఉప సర్పంచ్ నగిరి చంద్రశేఖర్ రెడ్డి, డివిజన్ కన్వీనర్ పసల నాగరాజ, శంకర్ యాదవ్, ప్రభాకర్ రెడ్డి, పృథ్వీ, తదితరులు పాల్గొన్నారు.

**-రోడ్డు ప్రమాద మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన జగన్నాథం రెడ్డి కుటుంబానికి రూ.5 లక్షలు వైఎస్ఆర్ భీమా నిధులు అందజేశారు. కుమారుడిని కోల్పోయిన భాధిత కుటుంబ ప్రజలను ఓదార్చిన ఆయన మీకు అన్నివిధాలుగా అండగా వుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్ భీమా నిరుపేదలకు ఆసరాగా నిలిచిందన్నారు.

## డాక్టర్ మోహన్ మల్లం .. పద్మ సేవలు స్ఫూర్తిదాయకం

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి..!

మల్లం దీపిక చంద్రమౌళి రెడ్డి

చంద్రగిరి, జనవరి 27 ప్రభాతవార్త:

ప్రవాస భారతీయులైన డాక్టర్ మోహన్ మల్లం, పద్మ దంపతుల సేవలు స్ఫూర్తిదాయకమని తొండవాడ సర్పంచ్ మల్లం దీపిక చంద్రమౌళి రెడ్డి కొనియాడారు. ప్రవాస భారతీయుడు, తొండవాడ గ్రామస్థులైన పద్మ, డాక్టర్ మోహన్ రెడ్డి మల్లం దంపతులు కీర్తిశేషులు మల్లం మునిరెడ్డి, మల్లం వేమాలమ్మ జ్ఞాపకార్థం శుక్రవారం నుండి ఫిబ్రవరి 1 వరకు శంకర్ నేత్రాలయ, ఐఐటి మద్రాస్ సంయుక్త ఆధ్వర్యంలో కంటి శుక్లాల ఆపరేషన్ ఉచిత నేత్రవైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్మనిచ్చిన తల్లిదండ్రుల పట్ల ప్రేమ, జన్మ స్థలం పట్ల అభిమానం ఎనలేనిదన్నారు. ఇదే స్ఫూర్తితో ప్రవాసీయులు తమ సొంతూరు ప్రజలకు సామాజిక సేవా కార్యక్రమాలను అందించాలన్నారు. అనంతరం దాతలతో కలసి వైద్య శిబిరాన్ని పరిశీలించారు. రెండవ రోజున వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ తీర్థం పుచ్చుకున్న టీడీపీ కుటుంబాలు

రేణిగుంట, జనవరి 27 ప్రభాతవార్త:



రేణిగుంట మండలం గాజులమండ్యంకు చెందిన 30 కుటుంబాలు టీడీపీ పార్టీ నుంచి శనివారం వైసీపీ మండల ఇన్‌చార్జి పవిత్రరెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. జగన్మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి ప్రజల కోసం చేస్తున్న సేవలకు ఆకర్షితులై తామంతా వైసీపీలో చేరుతున్నట్లు కృష్ణయ్య, చందిలి బాబు, వెంకటముని, పురుషోత్తం, సుధాకర్, నరేష్, శేఖర్, సుబ్రహ్మణ్యం, మనోహర్, మల్లికార్జున్, ప్రసాద్, కుమార్, యుగంధర్, వినయ్, మురళీకృష్ణ, యోగేంద్ర, ఆదిలక్ష్మి, మునికృష్ణయ్య, మురగయ్య, కుమారి, ప్రియ, రాజేశ్వరి, సుమతి, జ్వాల, గోపి, పద్మ, వసంతమ్మ, శైలజ, రాణి రంగమ్మ, సుజాత, చెంగమ్మ, మునెమ్మ, కాలమ్మ, జ్యోతి, నిర్మల, ఊహ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ హరిప్రసాద్‌రెడ్డి, సర్పంచ్ డా. గంగారి రమేష్, వైసీపీ సీనియర్ నేత దయాకర్‌రెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్విమ్స్ పరిశోధక విద్యార్థినికి డాక్టరేట్ ప్రదానం

కార్వేటినగరం, జనవరి 27 ప్రభాతవార్త:



శ్రీవెంకటేశ్వర వైద్యవిజ్ఞానసంస్థ (స్విమ్స్) యూనివర్శిటీలో బయోటెక్నాలజీ విభాగంలో పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని చాముండేశ్వరి ఇ.యల్.డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి)పట్టాను ప్రదానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థిని చాముండేశ్వరి ఇ.యల్. అల్లైడ్ హెల్త్‌సైన్సెస్ విభాగం కింద బయోటెక్నాలజీ నందు (ఇన్ విట్రో జనరేషన్ ఆఫ్ కొండ్రోసైట్స్ ఫ్రమ్ హ్యూమన్ హెమటోపొయిటిక్ స్టేమ్ సెల్స్) అనే అంశంపై పరిశోధనను నిర్వహించారు. స్విమ్స్ బయోటెక్నాలజీ విభాగం ఛీఫ్‌గైడ్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ పి.వి.జి.కె.శర్మ పర్యవేక్షణలో చాముండేశ్వరి ఇ.యల్. సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్శిటీ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పిహెచ్‌డి డిగ్రీ ప్రధానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ వనజాక్షమ్మ అధికారికంగా ప్రకటించారు.

వార్త CLASSIFIEDS వార్త

RENT

★ 312 (FF) & 312A (GF) నాదముని వీధి, తిరుపతిలో ఇళ్ళు అద్దెకు అందుబాటులో ఉన్నాయి. నేరుగా సంప్రదించండి. (Ro.No.46806)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో స్మారక ధర్మనిధి సదస్సు




తిరుపతి మహిళావర్సిటీ, జనవరి 27 ప్రభాతవార్త : శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో శనివారం గొట్టిపాటి సింధు, విమల, సుబ్బారావుల జ్ఞాపకార్థం ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో స్మారక ధర్మనిధి సదస్సు - 3కు ప్రొఫెసర్ వి. ఉమ అధ్యక్షత వహించారు. ఈ సభకు ముఖ్య వక్తగా విచ్చేసిన వైష్ణ రాయ్ ఎడిటర్ ఫంట్ లైన్ మీడియా ఉన్నతిలో మహిళ యొక్క పాత్ర అనే అంశం పై ఆసక్తిని, విషయ పరిజ్ఞానాన్ని పెంచే విధంగా ప్రసంగించారు. ఆంగ్ల సాహిత్యంలోని షేక్స్పియర్ యొక్క 7 స్టేజెస్ ఆఫ్ లైన్ని మీడియా యొక్క చరిత్రతో పోలుస్తూ ఏడు ఏజ్స్ ఆఫ్ గ్రోత్ ఆఫ్ మీడియా అంటూ ఆమె ప్రసంగించిన తీరు ఆకట్టుకుంది. మీడియాలో స్త్రీ యొక్క ప్రయాణం నాటి నుండి నేటికి ఏ విధంగా అభివృద్ధి చెందింది అని ప్రస్తావించారు. మీడియా యొక్క విశిష్టతను కొనియాడారు. చిరు సత్కారంతో ఆంగ్ల శాఖ ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఇతర శాఖ అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు ఈ సభలో పాల్గొన్నారు.

## అందుబాటులో ఉండే నేను కావాలా? హైదరాబాదులో ఉండే ఆయన కావాలా! : బియ్యపు

శ్రీకాళహస్తిజనవరి 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఆదుకునే నేను కావాలా? లేక నిత్యం హైదరాబాదులో నివాసముంటూ ఎన్నికల సమయంలో వచ్చి కల్లబొల్లి కబు ర్లు చెప్పె తెలుగుదేశం నాయకుడు బొజ్జల సుధీర్‌రెడ్డి కావాలో తేల్చుకునే సమయం ప్రజలకు రానుందని శాసనసభ్యుడు బియ్యపు మధు సూధనరెడ్డి అన్నారు. శనివారం శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో ప్రపంచ బ్యాంకు నిధులతో రూ.12 కోట్లుతో నిర్మించిన అదనపు భవనాలను ప్రారంభించారు.



ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ నాలుగు న్నర సంవత్సరాల పాటు జనాలకు కనబడని నాయకుడు, కరోనా కాలంలో కనుచూపు మేరలో కానరాని ఆయన నేడు ఊరూ వాడ నాలుగున్నర సంవత్సరాలో వైయస్ఆర్‌సి ప్రభుత్వం అభివృద్ధిని తుంగలో తొక్కి అవినీతికి పాల్పడినట్లు ప్రచారం చేస్తున్నారని అయితే ఆసుపత్రిలో రోగులకు కల్పించిన అదనపు సదుపాయాలు అభివృద్ధి కాదా? అని ప్రశ్నించారు. ఆనారోగ్య కష్ట సమయంలో రోగులకు డాక్టర్లు కనిపించే దేవుళ్ళు. డాక్టర్లు, నర్సులు ఓర్పు సహనంతో ప్రతి ఒక్కరికి వైద్యసదుపాయాలు అందించాలని కోరారు. కరోనా కష్ట కాలంలో ఇక్కడి ఆసుపత్రిలో అందించిన సేవలు అనిర్వచనీయం అని శాసన సభ్యుడు మధుసూధనరెడ్డి అభినందించారు.

**ఉత్తమ సేవలందించిన సిబ్బందికి సత్కారాలు:**
శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రూ.12కోట్లతో నిర్మించిన అదనపు భవనాల ప్రారంభోత్సవానికి వచ్చిన శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రిలో రేయిబవళ్ళు కష్టించి సేవలందిస్తూ ప్రజల ప్రసంశలందుకు కుంటున్న డాక్టర్లు,సిబ్బందిని సత్కరించారు. నేడు వైద్య సదుపాయాల కల్పనకు నిరుపేదలకు మెరుగైన వైద్యసదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలోనే జగనన్న ఆరోగ్యశ్రీ పథకం లో రూ.25లక్షల వరకు వెసులుబాటు కల్పించా మన్నారు. మంచి చేసేవారిని తాము ముందు వరుసలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. నిరుపేదలను నిర్లక్ష్యం చేస్తే వదలిపెట్టేది లేదని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వైద్యాధికారులు డాక్టర్లు ఆనందమూర్తి, తేజస్విని, స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మీ, శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు పగడాల రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ చిట్టివేలు జయగోపాల్, గుమ్మడి బాల కృష్ణయ్య, భాస్కర్ ముదిరాజ్, పిఎం చంద్ర, శివకుమార్‌యాదవ్, పఠాన్ ఫరీద్ ఖాన్, డాక్టర్ శంకర్, మణి నాయుడు, మునిరెడ్డి, యానాదయ్య, కోటయ్య, జయరామయ్య, పసల కుమార్, సాగిరాబీ, సునీత సింగ్, ప్రమీలమ్మ, శ్యామల, ధనలక్ష్మీ, మునిరత్నం, గెరటారెడ్డి, బాబు, కూనాటి రమణయ్య యాదవ్, పసలకృష్ణయ్య, మహబూబ్‌బాషా, మొగరాల గణేష్, బత్తిశెట్టి, శంకర్, రమేష్‌లు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి నెలాఖరుకు కోర్టు భవన నిర్మాణ పనులు పూర్తి

**- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు**

చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: జిల్లా కోర్టు భవన నిర్మాణ పనులు ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన రావు పేర్కొన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఐ.కరుణాకర్, ఆర్అండ్‌బి ఎస్ఇ ఉమా మహేశ్వరరెడ్డిలతో కలసి రాష్ట్ర హైకోర్టు న్యాయ మూర్తి, జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందనరావు జిల్లా కోర్టు సముదాయంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సదర్భంగా హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ నాణ్యతతో కూడిన పరికరాలను ఉపయోగించ పనులు పూర్తి చేసి ఫిబ్రవరి నెలాఖరులోపు నూతన కోర్టు భవనాలను అందజేయాలని ఆర్అండ్‌బి అధికారులను ఆదేశించారు. కోర్టు భవనంలో జరుగుతున్న పనులు, వాటికి ఉపయోగిస్తున్న వివిధ రకాల వస్తువులు, కోర్టు హాల్స్, లిఫ్ట్ నిర్మాణ పనులు, కేసుల పరిష్కారం కోసం కోర్టుకు వచ్చే వారికి తాగునీటి సౌకర్యాలకు సంబంధించి జరుగుతున్న పనులను సకాలంలో పూర్తి చేసి నూతన కోర్టు భవనాలను అందజేస్తామని హైకోర్టు జడ్జికి ఆర్అండ్‌బి అధికారులు వివరించారు. అనంతరం జిల్లా కోర్టు ఆవరణలోని రికార్డుల గదులను హైకోర్టు జడ్జి పరిశీలించారు. ఈ సందర్భంగా పాత రికార్డుల వివరాలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఇ.బీమారావు హైకోర్టు జడ్జికి వివరించారు. రాష్ట్ర హైకోర్టు జడ్జి వెంట జిల్లా న్యాయమూర్తులు, న్యాయవాదులు, ఆర్అండ్‌బి అధికారులు, విద్యుత్ శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## తిరుచ్చి వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు



చంద్రగిరి, జనవరి 27 ప్రభాతవార్త: శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న కల్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుడు తిరుచ్చి వాహనంపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఆలయ అర్చకులు స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి వివిధ రకాల సుగంధభరిత పుష్పాలు, బంగారు ఆభరణాలతో విశేష అలంకరణ గావించి తిరుచ్చి వాహనంపై అధిష్టింపజేశారు. భక్తుల గోవింద నామస్మరణల నడుమ స్వామివారు తన దేవేరులతో తిరుమాడ వీధులలో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలో స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ యం.గోపినాద్, సూపరింటెండెంట్ తేనెపల్లి వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ అనుంబట్టు ధనశేఖర్, కె.యస్.రాజు స్వామి, రవిచంద్రన్, తిరువెంగడం, చంగయ్య, జలంధర్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు కుప్పానికి సినీనటి ప్రణీత రాక

కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త : కుప్పం పట్టణంలోని ఐఆర్ఎం డిగ్రీ కాలేజ్‌కు ఆదివారం ప్రముఖ సినీనటి ప్రణీత ( అత్తారింటికి దారేది ఫేమ్) విచ్చేస్తున్నట్లు కాలేజ్ ఛైర్మన్ బిఎం దయానిధి తెలిపారు. కళాశాలలో నిర్వహించే కాలేజ్ డేకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరవుతారన్నారు. ఈసందర్భంగా కళాశాలలో ఫ్యాషన్ షో ఏర్పాటుచేస్తామని విజేతలకు ప్రణీత బహుమతులు అందిస్తారన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డైరెక్టర్ మధుసూధన్‌రెడ్డి పాల్గొన్నారు.

## బిసిలకు పెద్దపీట వేసింది సిఎం జగనే - వైకాపా నేతలు



శాంతిపురం, జనవరి 27 ప్రభాతవార్త : రాష్ట్రంలోని బిసిలకు పెద్దపీట వేసింది సిఎం జగనే అని జడ్పీటిసి శ్రీనివాసులు, వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ పెద్దన్న, మండల కన్వీనర్ దండపాణి పేర్కొన్నారు. స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. శాంతి పురంలో బిసిల సభకు ఓసిలను అధికంగా పిలుచుకుని సభ విజయవంతం అయిందని చెప్పుకోవడం సరికాదన్నారు. సిఎం జగన్, ఎమ్మెల్సీ భరత్‌ల గురించి నోటికొచ్చినట్లు మాట్లాడడం మంచిపద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో ఎన్నికలు ఎప్పుడు జరిగినా సిఎం జగన్ సంక్షేమ పథకాలే మరలా గెలిపిస్తాయ న్నారు. కుప్పంలో ఈసారి ఎమ్మెల్యేగా భరత్ గెలవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నేతలు ఆర్ముగం, చలపతి, చెంగమరాజు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో వైకాపాలో చేరికలు



రామకుప్పం, జనవరి 27 ప్రభాతవార్త : మండలంలోని పల్లికుప్పం గ్రామంలో పలువురు తెదేపా కార్యకర్తలు శనివారం ఎమ్మెల్సీ భరత్ సమక్షంలో వైకాపాలో చేరారు. ఈసందర్భంగా వారిని పార్టీ కండువా కప్పి సాదర ంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబురెడ్డి, ఎంపిపి సు బ్ర మణ్యం, జడ్పీటిసి రాఘవరెడ్డి, సర్పంచ్ శ్వేత రాంబాబు, ఎంపిటిసి నాగభూషణం , కో కన్వీనర్ చంద్రా రెడ్డి, మాజీ ఎఎంసి ఛైర్మన్ లలిత మురుగేష్, నేతలు కేశవరెడ్డి, యశ్వంత్‌రెడ్డి, చెంగారెడ్డి, రామూర్తి, శీనప్ప, రాజారెడ్డి పాల్గొన్నారు.

## షర్మిలకు చంద్రబాబు..పవన్ ఇష్టమయ్యారు

**- చిత్తూరు ఎం.పి. రెడ్డెప్ప - సిఎం జగన్ ఓడిపోతే పథకాలు ఉండవు..!!**




కుప్పం, జనవరి 27 ప్రభాతవార్త : పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల గురించి చిత్తూరు పార్లమెంట్ సభ్యులు ఎన్. రెడ్డెప్ప సంచలన వ్యాఖ్యలు చేశారు. శనివారం కుప్పం పట్టణంలో మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ నేతృత్వంలో ఏర్పాటుచేసిన వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన ప్రసంగించారు. షర్మిల సొంత అన్ననే తిడుతోందన్నారు. ఇది మంచి సంస ృతి కాదనా న్నారు. షర్మిలకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్, జ్యోతి పత్రికలు ఇష్టమయ్యాయని వ్యాఖ్యానించారు. సిఎం జగన్ ఓడిపోతే పథకాలు ఉండవని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలకు అన్ని పథకాల్లో లబ్ది కలిగిస్తున్నారని అందుకే సిఎం జగన్‌కు మహిళలు అంటే ఎంతో గౌరవమని, మహిళలపై నమ్మకం పెట్టుకున్నారన్నారు. సిఎం జగన్‌కు మరో అవకాశం కల్పించాలని తాను మహిళలకు పాదాభివందనం చేస్తున్నానని పేర్కొన్నారు. పవన్, చంద్రబాబు, లోకేష్, షర్మిలమాటలను మహిళలు వినరాదని కోరారు. గతంలో చంద్రబాబు కుప్పం ప్రజలకు మాయమాటలు చెప్పి సిఎం అయ్యారని పేర్కొన్నారు. ఇదివరకే తాము కుప్పం మున్సిపాలిటీ గెలిచామని వచ్చే ఎన్నికల్లో కుప్పం ఎమ్మెల్యేగా భరత్‌ను, ఎంపిగా తనను గెలిపించాలని కోరారు. సిఎం జగన్ త్వరలోనే హంద్రీ-నీవా జలాల ప్రారంభ ంకు కుప్పానికి విచ్చేస్తారన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ, జిల్లా వైఎస్సార్సీ అధ్యక్షుడు భరత్, పరిశీలకుడు రెడ్డెప్ప, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ ఉంటేనే రైతులకు సబ్సిడీ



వాకాడు, జనవరి 27 ప్రభాతవార్త : రైతులు తమ పంటలను విక్రయాంచు కోవాలన్నా, సబ్సిడీలు పొందా లన్నా పంటల బీమా వర్తించాలన్నా ఖచ్చితంగా రైతులు ఈ క్రాప్ చేసుకోవాలని జిల్లా వ్యవసాయా ధికారి ప్రసాదరావు కోరారు. శనివారం స్థానిక వ్యవసాయాధికారి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల31 లోపల పంటలను ఈ క్రాప్ చేయించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట, వ్యవసాయాధికారి, వాకాడు శాఖ దీప, లక్ష్మీయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వరసిద్ధుని సేవలో ఫిర్యాదులు, పరిష్కారాల కమిషన్ ఛైర్మన్



కాణిపాకం, జనవరి 27 ప్రభాతవార్త: రాష్ట్ర వినియోగదారుల ఫిర్యాదులు, పరిష్కారాల కమిషన్ ఛైర్మన్, రిటైడ్ హైకోర్టు జడ్జి జస్టిస్ టి.సునీల్ చౌదరి శనివారం కుటుంబసమేతంగా కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన వారికి ఆలయ ఏఈఓ ఎస్వీ.కృష్ణారెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆయన స్వామివారి సేవలో పాల్గొన్నారు. వారికి వేదమంపడపంలో వేదపండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రాలను, ప్రసాదాలను అందజేశారు. అనంతరం శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, నవగ్రహ ఆలయంలలో కూడా పూజలు నిర్వహించారు. వారి వెంట టెంపుల్ ఇన్స్‌పెక్టర్ విఘ్నేష్, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ షర్మిల పర్యటనను విజయవంతం చేయండి

కాణిపాకం, జనవరి 27 ప్రభాతవార్త: ఏపీసీసీ నూతన అధ్యక్షురాలు వైఎస్.షర్మిల ఈనెల 28న (ఆదివారం) తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని ఏపీసీసీ డెలిగేట్ మెంబర్ ఏజీ.పరదేశి కోరారు. చిత్తూరు, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గాలకు సంభందించి కాంగెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం ఈనెల 28న తిరుపతిలోని రామ తులసి కళ్యాణ మండపంలో ఉదయం 9.30 గంటలకు జరుగుతుందని తెలిపారు. ఈసమావేశానికి ఏపీసీసీ నూతన అధ్యక్షురాలు వైఎస్.షర్మిల హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పూతలపట్టు అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గ సమన్వయకమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, సభ్యులు హాజరై విజయవంతం చేయాలని పరదేశి కోరారు.

## హైకోర్టు జడ్జికి స్వాగతం పలికిన కలెక్టర్, ఎస్పీలు



చిత్తూరు, జనవరి 27 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం చిత్తూరుకు శనివారం వచ్చిన హైకోర్టు జడ్జి, జిల్లా పరిపాలన జడ్జి జస్టిస్ రావు రఘునందనరావుకు కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డిలు స్వాగతం పలికారు. చిత్తూరు ఆర్అండ్‌బిలో హైకోర్టు జడ్జి రావు రఘునందనరావును కలెక్టర్ సగిలి షన్మోహన్, ఎస్పీ రిశాంత్‌రెడ్డిలు కలిసి పుష్పగుచ్చం అందజేశారు. అలాగే హైకోర్టు జడ్జి రావు రఘునందనరావును జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, చిత్తూరు అర్డీఓ చిన్నయ్యలు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు.

## గోవిందనామ సంకీర్తనలతో పులకించిన ఆధ్యాత్మికనగరం



తిరుపతి, జనవరి 27ప్రభాతవార్త: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో శనివారం సాయంత్రం రాయలసీమ రంగస్థలి కళాకారులు వేడుకగా గోవిందనామసంకీర్తన చేసి నగరవాసుల్లో భక్తిభావాన్ని చాటారు. ప్రతి శనివారం శ్రీవేంకటేశ్వరస్వామి వైభవాన్ని చాటి చెప్పేలా తిరుపతిలో రాయలసీమ రంగస్థలి కళాకారులు గోవిందనామసంకీర్తనలు నిర్వహిస్తున్నారు. శనివారం సాయంత్రం రాయలసీమ రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, కళాకారులు తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కొండే చెంగారెడ్డి, విద్వాన్ కస్పా పద్మనాభం, కెఎన్ రాజా, రెడ్డప్ప, తిరుపాలాచారి, ధనుంజయరెడ్డి, పొన్నాల జేజిరెడ్డి, ఆటో పద్మనాభం, సాగర్‌రెడ్డి, గంజి, కసవనూరు వాసు తదితరులు పాల్గొని నుదుటిన తిరునామం ధరించి గోవింద నామాలతో నగరంలో ఊరేగింపుగా భజనలు చేశారు. పవిత్రమైన తిరుపతిలో భగవంతుని సంకీర్తన చేయడం ద్వారా ప్రజల్లో భక్తిని చాటిచెప్పేందుకు దోహదపడుతుందన్నారు.

## విధి నిర్వహణలో వీరి సేవలు అమోఘం

**-అంకితభావ సేవలకు పతకాలు**



తిరుపతి, జనవరి 27ప్రభాతవార్త : తిరుపతి పోలీసు జిల్లా కార్యాలయంలో డిసిఆర్‌బి విభాగంలో అంకిత భావంతో, ఉత్తమ సేవలందించిన ఇద్దరికి అభినందనలతో ప్రశంసాపత్రాలు అందజేశారు. డిసిఆర్‌బి సిఐ చంద్రశేఖర్‌పిళ్ళైకి డిజి కమాండేషన్ డిస్క్ అవార్డు, డిసిఆర్‌బి హెడ్‌కానిస్టేబుల్ కోదండకు ప్రశంసా పత్రం జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్‌పి పరమేశ్వరరెడ్డిలు అందజేశారు.

## ఎమ్మెల్సీ భరత్‌చే వార్డుబాట

కుప్పంరూరల్, జనవరి 27 ప్రభాతవార్త : కుప్పం మున్సిపల్ పరిధి 17వవార్డు తపాలరాజ వీధిలో ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు భరత్ వార్డుబాట కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా వార్డు ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తప్పక లబ్ది కలిగిస్తామన్నారు. రానున్న ఎన్నికల్లో తనకు ఒక అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, సోమశేఖర్, సర్దార్ పాల్గొన్నారు.

## మంత్రి పెద్దిరెడ్డి కలిసిన వైసిపి నాయకులు



వరదయ్యపాలెం, జనవరి 27 ప్రభాతవార్త : తిరుపతిలో పిఎల్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు జరిగిన సత్య వేదు నియోజకవర్గం వైసిపి నాయకులు ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డిని, తిరుపతి ఎంపి గురుమూర్తిని కలసిన రాష్ట్ర దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ బొప్పన తిలక్ బాబు, వరదయ్యపాలెం ఎంపిపి భర్త దామోదర్ రెడ్డి, వరదయ్యపాలెం తిరుపతి, సత్యవేదు నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ వేలూరు రాకేష్, సత్యవేదు నియోజకవర్గ కోకన్వీనర్ శోభన్ యాదవ్, మండల కన్వీనర్ దయాకర్ రెడ్డి, మండల సోషల్ మీడియా కోకన్వీనర్ గజేంద్ర, చిలమత్తూరు ప్రభాకర్ వెంకటేష్, విజయ్ వైసిపి నాయకులు చిన్న తొండూరు, సర్పంచ్ రమణయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఛలోగావ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా**




శ్రీకాళహస్తి, జనవరి 27 ప్రభాతవార్త : ఫిబ్రవరి 9,10న బిజెపి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గావ్ ఛలో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా.ఆనంద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈసందర్భంగా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామానికి వెళ్ళి కేంద్రప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. అంతేకాకుండా ఈనెల 28,29వ తేదీన జరిగే వికసిత్ భారత్ సంకల్పయాత్రను విజయవంతం చేయాలని అదేవిధంగా ఈనెల 29వ తేదీన ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నుంచి నిర్వహించే వికసిత్‌భారత్ యాత్రలో రాజ్యాసభ సభ్యులు, జాతీయ ఓసిబి అధ్యక్షులు లక్ష్మణ్ వస్తున్నారని తెలిపారు. కేంద్రప్రభుత్వ పథకాలు ప్రజలకు ఎక్కడ అర్థమవుతాయో అనే దోరణిలో పట్టణంలో మూడు చోట్ల మాత్రమే నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చారని ప్రస్తుతం వైకాపా పాలనలో ఇలాంటి అరాచక సంఘటనలు జరుగుతున్నాయని ప్రజలు ఇప్పటికే వైకాపా ప్రభుత్వ పాలనలో విసిగిపోయారన్నారు. ఒక ఏప్రిల్‌లో శాసనసభ, పార్లమెంటు ఎన్నికలో డబుల్ ఇంజన్ అయిన బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు గరికపాటిరమేష్‌బాబు, కండ్రిగ.ఉమ, మేళాగారంసుబ్రమణ్యంరెడ్డి, రమణారెడ్డి పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొనారు.

## ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థినికి బంగారు పతకం



శ్రీకాళహస్తిజనవరి 27 ప్రభాతవార్త : శ్రీకాళహస్తి పట్టణంలోని ముత్యాలమ్మగుడివీధిలో ఉన్న ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న పి.రిషిత మూడు విభాగాల్లో తన సత్తా చాటి బంగారు, రజత, కాంస్య పతకాలను సాధించినట్లు కరస్పాండెంట్ మధు సూధన్‌రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థిని రిషిత మూడు విభాగాల్లో బంగారు, రజత, కాంస్య పతకాలన సాధించి తన సత్తా చాటింది. ఈసందర్భంగా విద్యార్థిని రిషిత ఆరంజ్ గ్లోబల్ సైన్సు ఒలింపియాడ్ 2023-24 పోటీల్లో బంగారు పతకం సాధిం చడంతో పాటు గణిత పోటీల్లో రజత పతకం, వ్యాసరచన పోటీల్లో కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు. పలువురు ఉపాధ్యాయులు విద్యార్థిని రిషితను మరియు తల్లిదండ్రులు శంకర్, ప్రవీణలను అభినందించారు.

## దెబ్బతిన్న రోడ్లను మరమ్మతులు చేయండి



తొట్టంబేడు, జనవరి 27 ప్రభాతవార్త : మిచౌంగ్ తుఫాను ప్రభావంతో దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని జాతీయ వినియోగ దారుల హక్కుల కమిషనర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.భరత్‌రెడ్డి డిమా ండ్ చేశారు. తొట్టంబేడు మండల పరిధిలోని కొత్తకండ్రిగ, కంచనపల్లి రహదారిని శనివారం ఆయన పరిశీలించారు. మిచౌంగ్ తుఫాను కారణంగా కొత్తకండ్రిగ, చిట్టత్తూరు, కంచనపల్లి మధ్యలో పలు చోట్ల రహదారి దెబ్బతి నిందన్నారు. ఈ కారణంగా రహదారిలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. కొత్తకండ్రిగ, కంచనపల్లి మార్గంలో పలుచోట్ల విద్యుత్ స్తంభాలు కూడా దెబ్బతిన్నాయన్నారు. ఇక మండలంలోని గుండేలిగుంట, చోడవరం, చేమూరు, చియ్యవరం, కాసరం మార్గాల్లో రహదారి ఎక్కడ చూసినా దెబ్బతినిందన్నారు. తుఫాను ప్రభావం ముగిసి 50రోజులు గడస్తున్నా కనీసం రోడ్డు మరమ్మత్తులకు నోచుకోలేదని సంబందితశాఖ అధికారులు చర్యలుతీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. రాత్రివేళల్లో పలువురు ప్రమాదాలకు గురవుతున్నారని అధికారులు వెంటనే స్పందించి రోడ్లు, విద్యుత్‌స్తంభాలను మరమ్మతులు చేయాలన్నారు.

## నేడు తిరుపతికి వైఎస్ షర్మిల రాక

**ఇచ్ఛాపురం టూ చిత్తూరు మొత్తం కాంగ్రెస్ ప్రభంజనమే మాజీ కాంగ్రెస్ మంత్రి చింతా**




తిరుపతి టౌన్, జనవరి 27 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా బిజేపి పాలకులు జిఎస్టితో ప్రజల్ని దోచుకుతింటున్నారని, దేశ ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ వైపు చూస్తున్నారని ఈ సారి ఆంధ్రతో పాటు కేంద్రంలో కాంగ్రెస్‌ను గెలిపించుకోవాలని మాజీ కాంగ్రెస్ మంత్రి చింతామోహన్ పిలుపునిచ్చారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో శనివారం మీడియా ముందు కాంగ్రెస్ నాయకులు యార్లపల్లి గోపి, పూతలపట్టు ప్రభాకర్, శ్రీనివాస్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్ తదితరులతో కలిసి చింతామోహన్ మాట్లాడుతూ కోడికత్తి శీను అమాయకుడని కొనియాడారు. అలాంటి వ్యక్తిని జగన్ కోడికత్తి ప్లాన్లో ఐదు ఏళ్లయిన శీను నరకాన్ని అనుభవిస్తుంటే పట్టించుకోలేదని, కోడి కత్తి శ్రీనును వెంటనే విడుదల చేయాలని, అలాగే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ నెల 28వ తేది ఆదివారం స్థానిక రామ్ తులసి కళ్యాణ మండపం నందు వైఎస్ఆర్ కుమార్తె, కాంగ్రెస్ ప్రధాన నేత వైఎస్ షర్మిల మీడియా సమావేశంలో పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేసారు. దుర్గరాజపట్టణం నేడు దు:ఖ రాజ పట్టణంగా మారిందన్నారు. ప్రజల మధ్య మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతంకు తిరుగుతున్నామని, ఎందరో కాంగ్రెస్ టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారి అన్నారు. 130 సీట్లతో విజయం సాధిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.